ప్రజాశక్తి

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

16 పేజీలు



తిరుపతి

చిత్తూరు

నేటి నుండి క్రెడాయ్ ప్రాపర్టీ షో

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

క్రెడాయ్ ప్రాపర్టీ షో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులు పాటు తిరుపతి నగరంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ గోపీనాథ్ తెలిపారు. గురువారం క్రెడాయి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి తాము ఈ ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నామని, తిరుపతి ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తావుందని తెలిపారు. తిరుపతి నగరవాసులకు అపార్ట్మెంట్లు , విల్లాలు, గృహాలు నిర్మించి గృహ నిర్మాణ రంగంలో తమ సంస్థ ఎంతో సేవ చేస్తుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సిమెంటుపై జీఎస్టీ తగ్గించడం అభినందనీయమన్నారు. గృహ నిర్మాణ రంగం మరింత వేగవంతం అవుతుందని వెల్లడించారు. తిరుపతి నగరంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల పాటు డిబిఆర్ రోడ్డులోని శ్రీ కన్వర్షన్ హాల్లో నిర్వహిస్తామని, ఇందులో 57 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు ఎం.రాంప్రసాద్ మాట్లాడుతూ తమ దగ్గర కొనుగోలు చేసిన అపార్ట్మెంట్లు, విల్లాలు, డూప్లెక్స్ ఇల్లు కూడా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ ప్రాపర్టీ షోకు మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణ హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ రంగం అభివద్ధి చెందడానికి చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే రిజిస్ట్రేషన్ చార్జీలు 7.5శాతం ఉందని వాటిని 2.5 శాతానికి తగ్గించాలని కోరారు. ప్రాపర్టీ షో బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆ సంస్థవైస్ ప్రెసిడెంట్ రాజేష్ బాబు, సెక్రటరీ నరసింహ రెడ్డి, ట్రెజరర్ హరికష్ణ పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం

- సుదీర్ఘ పోరాటం..సఫలీకృతం..
- క్యాబినెట్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- తుడాకు భూములు కేటాయింపు
- నిర్వాసితుల్లో ఆనందోత్సాహం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్ల తప్ప'... వాస్తవం.. సుదీర్ఘకాలం పాటు శెట్టిపల్లి నిర్వాసితులు భూముల సాధన కమిటి, సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం సఫలీకృతమయ్యింది. ఏడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యపై, దాదాపు 15ఏళ్ల పాటు పోరాటం నడిచింది.. అఖిలపక్షం సైతం వీరి పోరాటానికి అండగా నిలిచింది.. ఎట్టకేలకు గురువారం జరిగిన క్యాబినెట్లో శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారానికి ఆమోదముద్ర పడింది.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న శెట్టిపల్లి భూ సమస్యను తుడా పరిధిలోకి మారుస్తూ జీవో ఒకే అయ్యింది. దీంతో శెట్టిపల్లి నిర్వాసితుల్లో ఆనందం వెల్లివిరిసింది. దాదాపు 636 ఎకరాల భూ సమస్యకు పరిష్కారం లభించింది. ఇళ్లస్థలాలు కొనుగోలు చేసిన వారికి ప్లాట్లను త్వరలోనే కేటాయించనున్నారు.

తుడా నిధులతో అభివృద్ధి

శెట్టిపల్లి భూములు గతంలో తుడా పరిధిలోనే ఉండేవి. వైసిపి హయాంలో అప్పటి చంద్రగిరి, తిరుపతి ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం లేకపోవడంతో శెట్టిపల్లి భూములను కార్పొరేషన్‌లో బలవంతంగా విలీనం చేశారు. అయితే కార్పొరేషన్ వద్ద అంత నిధులు లేకపోవడంతో శెట్టిపల్లి అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో మళ్లీ తుడాకే తిరిగి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చారు. వంద ఎకరాలు అభివృద్ధి చేయాలంటే వంద కోట్లు ఖర్చు అవుతుంది. తుడా వద్ద అంత నిధులు లేకపోవడంతో లేఔట్లు వేసి వచ్చిన నిధులతో అభివృద్ధికి

2లో

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

వార్తలు లోపలి పేజీల్లో..

సమగ్ర శిక్ష - తిరుపతి

అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కార్యాలయం

మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపుల షెడ్యూల్ ప్రకటన

ప్రతి మండలంలోని ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు ముఖ్య గమనిక :

తిరుపతి జిల్లాలోని క్రింది తేదీలు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపులు నిర్వహించబడనున్నాయి. సంబంధించిన మండలాల విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకాగలరు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ సహకరించగలరు.

క్ర.సం	మండల కేంద్రం	తేది	వేదిక	కేటాయించిన మండలాలు
1.	వెంకటగిరి	08.09.2025	సెయింట్ ప్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్	బాలయపల్లి, డక్కిలి, వెంకటగిరి
2.	నాయుడుపేట	09.09.2025	జడ్‌పీహెచ్‌ఎస్ నాయుడుపేట	నాయుడుపేట, పెళ్లకూరు, డి.వి.సత్రం, సూళ్ళూరుపేట, తడా, ఓజిలి
3.	గూడూరు	10.09.2025	జడ్‌పీబీహెచ్‌ఎస్ గూడూరు	గూడూరు, చిల్లకూరు,కోట, వాకాడు చిట్టమూరు
4.	తిరుపతి	11.09.2025	టిపిపిఎం హై స్కూల్, తిరుపతి	తిరుపతి(అ), తిరుపతి (గ్రా), రేణిగుంట వడమాలపేట
5.	శ్రీకాళహస్తి	12.09.2025	ఆర్పీబీఎస్ బాలుర హై స్కూల్, శ్రీకాళహస్తి	కె.వి.బి.పురం, ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, వరదయ్యపాళ్యం, బి.ఎన్.కండ్రిగ.
6.	పిచ్చాటూరు	15.09.2025	జడ్‌పీహెచ్‌ఎస్ పిచ్చాటూరు	నారాయణవనం, పుత్తూరు, పిచ్చాటూరు, సత్యవేడు, నాగలాపురం
7.	చంద్రగిరి	16.09.2025	జడ్‌పీహెచ్‌ఎస్ చంద్రగిరి	చంద్రగిరి, పాకాల, ఆర్.సి.పురం, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళెం

డి. చంద్రశేఖర్ రెడ్డి
సహిత విద్య కో ఆర్డినేటర్,
సమగ్ర శిక్ష, తిరుపతి.

జి. గౌరిశంకర్ రావు
అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్,
సమగ్ర శిక్ష, తిరుపతి.

వార్త తరువాయి..

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం

ఖర్చు చేస్తామని తుడా వీసీ ఎన్.మౌర్య తెలిపారు. తుడా ఛైర్మన్‌గా ఉన్న డాలర్స్ దివాకర్‌రెడ్డి సైతం శెట్టిపల్లి గ్రామంలో పరిశీలించారు. మంత్రి నారాయణ సైతం శెట్టిపల్లి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. క్యాబినెట్‌లో పరిష్కరిస్తామని చెప్పినట్లే గురువారం జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కలెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు సైతం శెట్టిపల్లి భూ సమస్య పరిష్కార సాధనకు తనవంతు సహకారాన్ని అందించారు.

భూ సమస్య పరిష్కారం హర్షణీయం
వి.నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

ఎట్టకేలకు రాష్ట్ర క్యాబినెట్‌లో శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరించడం హర్షణీయం. శెట్టిపల్లి భూ సమస్య ఏడు దశాబ్దాలకు పైగా కొనసాగుతోంది. అన్‌సెటిల్మెంట్ గ్రామం కావడంతో భూమిపై హక్కు కావాలంటే ల్యాండ్‌పూలింగ్ చేయాలని 2015లో రిజిస్ట్రేషన్ బ్యాన్ చేశారు. అప్పటినుంచి దశాబ్దకాలంగా బాధితులు ఎంఆర్‌ఒ, ఆర్డీవో, కలెక్టర్, తుడా కార్యాలయాల వద్దకు కాళ్లరిగేలా తిరిగారు. మంత్రులకు, ముఖ్యమంత్రులకు, ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించారు. ఎట్టకేలకు సుదీర్ఘ పోరాట ఫలితంగా దాదాపు 3వేల పైబడి బాధితులకు న్యాయం జరగనుంది. కలెక్టర్ సైతం వీరి సమస్యపై సానుకూలంగా స్పందించి కృషి చేశారు. శెట్టిపల్లి భూసాధన కమిటీకి సిపిఎం తొలినుంచి అండగా నిలిచింది. అఖిలపక్షం సైతం కలిసొచ్చింది. మొక్కవోని దీక్షతో చేసిన పోరాటం ఫలించింది. బాధితులకు న్యాయం జరిగింది.

కలెక్టర్‌కు ధన్యవాదాలు : రాధాక్రిష్ణ, సాధన కమిటీ కన్వీనర్

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారానికి చొరవ చూపించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును కమిటీ కన్వీనర్ రాధాక్రిష్ణ నేతృత్వంలో గురువారం సాయంత్రం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందించి తమ కృతజ్ఞత తెలిపారు. రెవెన్యూ యంత్రాంగంతో పాటు కలెక్టర్ సహకారంతో క్యాబినెట్‌లో ఆమోదం పొందిందని, తమకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించడం వల్లనే సాధ్యమయ్యిందని చెప్పారు.

ప్లాట్ల ఓనర్లకు కనీసం రెండు సెంట్లు : డాలర్స్ దివాకర్‌రెడ్డి



ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తిరుపతి శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్రవేసింది.. రెవెన్యూ విభాగం ప్రతిపాదించిన 173వ జీవో సవరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. ఫ్లాట్స్ ఓనర్స్‌కు కనీసం రెండు సెంట్లు భూమి ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రెండు రోజులుగా విజయవాడలోనే వుంటూ క్యాబినెట్ అజెండాలో శెట్టిపల్లి భూ సమస్యను అదనపు అజెండాగా చేర్చడానికి విశేషంగా కషి చేశారు. శెట్టిపల్లి రైతులు, ఫ్లాట్స్ కొనుగోలుదారులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రేపు చలో విజయవాడ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

పెండింగ్ ఫీజు బకాయిలు ఇవ్వాలని, హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, విద్యారంగ సమస్యలపై 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని శనివారం చేపట్టినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భగత్‌రవి చెప్పారు. ఈ మేరకు ఎస్వీ యూనివర్సిటీలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. వేలాదిమంది విద్యార్థులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నిత్యావసర ధరలు పెరిగినా మెస్సు ఛార్జీలు నామమాత్రంగా ఉన్నాయని, ఒక్కో విద్యార్థికి 1500-1600 రూపాయలు ఇవ్వడం వల్ల ఎలా సరిపోతుందన్నారు. మూడు పూటలా భోజనం 50 రూపాయలతో ఎలా తినగలరని ప్రశ్నించారు. 3వేల రూపాయలు మెస్‌ఛార్జీలు పెంచి 3వేలు ఇచ్చి పౌష్టికాహారం అందించాలన్నారు. నాయకులు అశోక్‌కుమార్, నరసన్న, తిరుమలేష్, వాసు, షేక్షావలి పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలతోనే హక్కులు సాకారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సమరశీల పోరాటాల ద్వారానే ఆశాలు తమ హక్కులను సాకారం చేసుకోగలరని సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధనలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆశాల సమస్యల పరిష్కారానికి వారు చేసిన పోరాటాలే కారణమని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్ల యూనియన్ తిరుపతి జిల్లా 2వ మహాసభలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ధనలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానుద్దేశించి ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని చెప్పారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్లకు మోకరిళు తున్నాయని మండిపడ్డారు. ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యాన పెద్ద ఎత్తున పోరాడి గ్రాట్యూటీ, మెటర్నటీ లీవు సాధించుకున్నారని చెప్పారు. పోరాటాలతోనే 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, రిటర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంపు, ఏడాదికి రూ. 5 వేలు చొప్పున గరిష్టంగా రూ.లక్షా 50వేలు గ్రాట్యూటీ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ 94ను విడుదల చేసిందని గుర్తు చేశారు. ట్రేడ్ యూనియన్లు పోరాడి సాధించుకున్న కనీస వేతన హక్కులను కూడా సాకారం చేసుకునేందుకు ఆశాలు నడుం కట్టాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు, పెన్షన్ మంజూరు, కార్యకర్తగా గుర్తింపు వచ్చే వరకు సమరశీల పోరాటాలు చేయక తప్పదని స్పష్టం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు కవిత, కార్యదర్శి లక్ష్మి, ఉష, ఆర్ లక్ష్మి, సుజాత, నాగరాజు, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధనలక్ష్మి

ముందే రానున్న 'స్థానిక' ఎన్నికలు

ఏర్పాట్లు సిద్ధం చేస్తున్న ఈసీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు జనవరిలో నోటిఫికేషన్ రానుంది. 2026, ఫిబ్రవరిలో పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో సర్పంచి, వార్డుసభ్యులకు సంబంధించి రిజర్వేషన్, ఇతరత్రా ఎన్నికల కార్యక్రమాలను సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. 2021, మార్చి నెలలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు కొన్ని పంచాయతీలను ఆయా కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసింది. వాటిని తప్పించి మిగిలిన పంచాయతీలకు సంబంధించి ఎన్నికలకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి జిల్లాలో మొత్తం 822 గ్రామ పంచాయతీలు 34 మండలాల పరిధిలో ఉన్నాయి. చిత్తూరుజిల్లాలో 31 మండలాల్లో 697 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఇంకా నాలుగు నెలలే ఉండడంతో అధికార, ప్రతిపక్ష వ్యూహాలతో గ్రామాల్లో సందడి నెలకొననుంది. గ్రామపంచాయతీల్లో సర్పంచులు, వార్డు మెంబర్లను గెలుచుకుంటేనే 2029 ఎన్నికలు సునాయాసమన్నది వాస్తవం. కూటమి ప్రభుత్వం సంబంధించి జనసేన, టిడిపి, బిజెపి నుంచి ఆయా నియోజకవర్గాల ఎంఎల్‌ఎల ఆదేశాల మేరకు ఎంత కోటా అన్నది నిర్ణయం కానుంది. రాష్ట్ర, జిల్లాస్థాయిలో నామినేటెడ్ పదవులు పొందిన వారికి మండలాల ఇన్‌ఛార్జి బాధ్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలకు సంబంధించి అధ్యక్షులను మరో పక్షం రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. మిగిలిన నామినేటెడ్ పదవుల పందేరం స్థానిక ఎన్నికల లోపే పూర్తికానున్నట్లు సమాచారం. ఇప్పటికే లిక్కర్ ఇతరత్రా కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లిన వైసిపి మాజీ ప్రజాప్రతినిధులను బయటకు తీసుకొచ్చేందుకు వైసిపి ప్రయత్నాలు చేస్తోంది. లిక్కర్ స్కాంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చంద్రగిరి మాజీ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు జైల్లోనే ఉన్నారు. ఇదే కేసులో మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామిని విచారించారు. వైసిపి నేతలంతా కేసుల చిక్కుల్లో ఉండడంతో 'స్థానిక' సమరాన్ని ఎదుర్కొనే బాధ్యత ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డిపైనే ఉంది. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల గ్రామస్థాయిలో పూర్తిగా వ్యతిరేకత ఉందని, ఆ వ్యతిరేకతే తమకు ఆదరణ లభిస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది.

శ్రీసిటీని సందర్శించిన విశాఖ సెజ్ జోనల్ డీసీ

ప్రజాశక్తి -వరదయ్య పాలెం

విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పళ్ల శ్రీనివాస్ గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వేగవంతమైన పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. బలమైన జాతీయ అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలతో సెజ్, డీటీజెడ్ కార్యకలాపాలు, భారీ టర్నోవర్, ఎగుమతులతో ప్రధాన ఆర్థిక ఇంజిన్‌గా శ్రీసిటీ స్థిరమైన పురోగతిని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హైలైట్ చేశారు. ఎగుమతులను ప్రోత్సహించాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా, శ్రీసిటీలో ప్రత్యేక ఎగుమతుల సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో విశాఖ సెజ్ ఏడీసీ ప్రసన్న కుమార్, ఎస్ ఓ కిషోర్ కుమార్, శ్రీసిటీ సెజ్ ఏడీసీ రామ్మోహన్ చౌదరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడు, రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, పండితుడు, వక్త. ఆయన భారతీయ విద్య, రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. తన ఆలోచనలు నేటి తరాన్నీ ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. నేడు రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా దేశం మొత్తం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటోంది. ఇదే రోజున ఆయన ఆశయాలను పునికిపుచ్చుకొని విద్యారంగ అభివృద్ధికి ఎనలేని సేవలు చేస్తున్న గురువులను 'ఉత్తమ ఉపాధ్యాయులు'గా సత్కరించుకుంటూ వస్తున్నారు. ఇది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవార్థం జరుగుతుంది. ఆయన భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి.

ఆయన విద్యాభ్యాసం మద్రాసు, తిరుత్తణి, నెల్లూరుతో పాటు తిరుపతిలో కూడా జరగడం జిల్లాకు గర్వకారణం. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విడుదల చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల జాబితాలో తిరుపతి జిల్లా నుంచి ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయలు శ్రీకాళహస్తి వారే కావడం గమనార్హం.

రాధాకృష్ణన్ వారసులు వీరే..

ఉత్తమ బోధన ద్వారా విద్యార్థుల మన్నన పొందిన ముగ్గురు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం వీరు అవార్డులు అందుకోనున్నారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్య శర్మ తాజాగా రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకోనున్నారు. గతంలో ఆయన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. అదేవిధంగా శ్రీకాళహస్తి మండలంలోని ఎగువవీధి జడ్పీ ఉన్నత పాఠ శాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా రామకృష్ణ క్రీడల విభాగంలో ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకోనున్నారు. తొట్టంబేడు మండలంలోని దిగువ సాంబయ్యపాలెంలో ఎస్జీటీగా పనిచేస్తున్న కయ్యూరు బాలసుబ్రమణ్యం వరుసగా రెండో పర్యాయం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన 68 మంది గురువులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను శుక్రవారం అందుకోనున్నారు.

ప్రతి ఆటో కార్మికునికీ రూ.25వేలివ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికునికి వాహనమిత్ర కింద రూ.25వేల రూపాయలు ఇవ్వాలని ఆటో యూనియన్ అధ్యక్షులు రాము డిమాండ్ చేశారు. తిరుపతి బస్టాండ్‌లో నూతనంగా ఆటోస్టాండ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్.జయచంద్ర, సిఐటియు నగర అధ్యక్షులు టి.సుబ్రమణ్యం, నగర కార్యదర్శి ఎన్.మాధవకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాదుల్లా, వాసు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతికి లక్షలాది మంది ప్రయాణికులు వస్తుంటారని, వారిపట్ల ఆటో కార్మికులు దయతో మెలగాలన్నారు. స్త్రీ శక్తి పథకానికి ఆటో యూనియన్ వ్యతిరేకం కాదని, కానీ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ ఆటోలను లోన్ల రూపంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, రమేష్, గణేష్, దినేష్, హరి, రాజా, నీలకంఠ, రవి, తులసి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 3
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

బేటి బచావో.. బేటి పడావో

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని లక్ష్మీపురం, ఎస్టీ కాలనీ, అంగనవాడి కేంద్రంలో గురువారం ఉదయం అంగన్వాడి సూపర్వైజర్ యమునా బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమంపై పిల్లలకు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ వివక్షత, బాలికల్లో నైపుణ్యాల పెంపు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిషోరి బాలికలు, అంగన్వాడీ సిబ్బంది, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మిషన్ శక్తి' పై అవగాహన

ప్రజాశక్తి - వరదయ్యపాలెం : మిషన్ శక్తి ప్రోగ్రాం, బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమాలలో భాగంగా గోవర్ధనపురం అంగన్వాడీ కేంద్రంలో గురువారం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సూపర్వైజర్ దేవ కుమారి మాట్లాడుతూ లింగ వివక్ష, బాలికల విద్య, మహిళ చట్టాలపై అవగాహన, ఆడపిల్లలకు నైపుణ్యం పెంపొందించడం, ఫోక్సో చట్టం, బాలికల విద్య, వైద్యం, గుడ్ టచ్ బాడ్ టచ్ బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిల్ప, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

సమావేశంలో మాట్లాడుతున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడాలని, గూడూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ సూచించారు. గురువారం ఆర్టీవో కార్యాలయంలో రహదారి భద్రత వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. డ్రైవర్లు, స్థానికులతో ఆయన మాట్లాడుతూ.. భద్రతా ప్రమాణాలు పాటిస్తే ప్రమాదాలు జరగవని.. ప్రాణ నష్టం సంభవించదన్నారు.

గిరి బలిజ జీవోను రద్దు చేయాలి

ప్రజాశక్తి రామచంద్రపురం (పాకాల): దొమ్మర కులస్తులను బలిజలలో చేరుస్తూ విడుదల చేసిన గిరి బలిజ జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపి రాయల్ డిమాండ్ చేశారు. గురువారం పాకాల తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహాశీల్దార్ కళ్యాణ్‌కి జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు గోపి రాయల్ ఆధ్వర్యంలో మండల బలిజ సంఘం నాయకులు, మాజీ ఎంపిటీసీ ఇరుగు గురుమూర్తి, మాజీ వైస్ ఎం.పీ.పీ తలారి బాలశంకర్, మాజీ సర్పంచ్ ఇరుగు నాగరాజులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు ఇరుగు గురుమూర్తి మాట్లాడుతూ దొమ్మర కులస్తులను బలిజలలో చేర్చిన గిరి బలిజ జీ.ఓ 1793ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో రద్దు చేయకుంటే పోరాటాలకు, ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ఎ.రాజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నిమజ్జనానికి తరలిన గణనాథుడు

ప్రజాశక్తి - నాయుడుపేట: వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్‌లో నాయుడుపేట వినాయక చవితి కమిటీ సభ్యులు, ఎస్. జె.జువెలరీస్ అధినేత, టిడిపి నేత పొట్లపూడి రాజేష్, స్థానిక వ్యాపారుల ఆధ్వర్యంలో భారీ సినిమా సెట్టింగులతో శోభాయమానంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గత తొమ్మిది రోజులుగా మహా వైభవంగా పూజలందుకున్న గణనాధుడికి గురువారం అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు, తిరుపతి నగరాలకు దీటుగా వినూత్న రీతిలో భారీ సినిమా సెట్టింగులతో నాయుడుపేట గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన 22 అడుగుల వినాయక విగ్రహం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, డీఎస్పీ చెంచుబాబు, సిఐ బాబిలతోపాటు చుట్టుపక్కల మండలాల నాయకులు, వేలాదిమంది ప్రజలు స్వామివారిని దర్శించారు. బాణాసంచా పేలుస్తూ.. సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామి వారి విగ్రహాన్ని గూడూరు పట్టణ సమీపంలోని పంపలేరులో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు భారతాల సాయిరామ్ కిషోర్, గోనుపల్లి గురుమూర్తి, బల్లి కుమార్, ఆవుల సుధాకర్, బయ్యా బ్రదర్స్ పలువురు కమిటీ, భక్తులుసభ్యులు పాల్గొన్నారు.

బైక్‌ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట మండల పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న దొంగలను నాయుడుపేట అర్బన్ సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి వారి సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని, మల్లాం జంక్షన్ వద్ద ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసులు పోలీస్ స్టేషన్లో ఈ దొంగతనానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ నాగముంతల మణికంఠ, పెళ్ళాకూరు శ్రావణ కుమార్‌లు ఇద్దరూ గతంలో కూడా చోరీ కేసుల్లో జైలు శిక్ష అనుభవించి ఉన్నారని, పట్టణంలో జరుగుతున్న బైక్ దొంగతనాల విషయంలో వీరిద్దరిపై నిఘా పెట్టి అరెస్టు చేయడం జరిగింద న్నారు. గురువారం వీరిని రిమాండ్‌కి తరలించి తెలియజేశారు.

'మనమిత్ర'పై అవగాహన

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి వాట్సప్ గవర్నర్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి మనమిత్ర వాట్సప్ గవర్నన్స్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు.

పాలకమండలి అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి - నాగలాపురం: తిరుపతి జిల్లా, నాగలాపురం మండలం, సురుటుపల్లిలో వెలసిన శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానమున నూతన పాలకమండలి నియామకం కొరకు కమీషనరు, దేవదాయ శాఖ, గొల్లపూడి, విజయవాడ వారి నుండి నోటిఫికేషన్ వెలువడింది. 104 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, వాటిని తిరుపతి జిల్లా దేవదాయశాఖ అధికారి రామకృష్ణారెడ్డి, తిరుపతి డివిజన్ ఇన్స్పెక్టర్ పణిరాజ శయన, జూనియర్ అసిస్టెంట్ దినేష్, కార్యనిర్వహణాధికారిణి లత సమక్షంలో గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఈవో లత మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థులు సంభందిత పత్రాలతో శనివారం హాజరు కావాలని తెలిపారు.

ప్రమీలమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): మండలంలోని లింగమనాయుడు పల్లికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకుడు కొప్పల చిన్ని కృష్ణయ్య సతీమణి కొప్పల ప్రమీలమ్మ అనారోగ్య కారణంతో గురువారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి స్వగ్రామానికి చేరుకుని ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల అధ్యక్షులు కోగిల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TIRUPATI
ARC.NO.16/2025

M/S Chalapathi Chit Fund Private Limited, Rep., by its Branch Manager/Foreman. ..Disputant

V/s

R.Sri Hari & others ...Opponents

DISPUTE NOTICE TO OPPONENT NO.2

Opp.No.2). Karanam. Doraswamy Pillai, S/o. D. Bhaskar Pillai, Hindu, aged about 56 Years, W/as Dy. Manager, Q.A, Amararaja Power Systems Ltd., Karakambadi, Tirupati Dist., R/at.D.No.20-1-40/4, Sai Megana Lay Out, Thimminaidupalem, Tirupati.

Please take Dispute Notice that the above Arbitration Dispute is posted to 04-10-2025. For your appearance and you have to appear before the above Said Office on that day, either by yourself or through an advocate at about 10:30AM or else you will be set exparte and the case will be proceeded in your absence.

Hearing Date: 04-10-2025

Y.VENKATESWARA RAO
Advocate, Tirupati.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT:HYDERABAD
O.S. NO. 532 of 2018

BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED ...Plaintiff
AND
M/s. Arunasri SHG and others ... D-2

To,
D-2. Smt.T.Sujathamma W/o.Venugopal Reddy, Age: 38 years, Occ: Business, #Sullur Village & Post, Sullurupeta Mandal, SPSR Nellore Dist. 524 121.

PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted on 09-09-2025. You are hereby summoned to appear in the above Hon'ble Court on **09-09-2025,** at **10.30** a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the court//

SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Madhuranagar Police Station, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. NO. 539 of 2018

BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED ...Plaintiff
AND
M/s. Sai Poojitha SHG and others ...D-1 to D3

To,
1. M/s. Sai Poojitha SHG (Self Help Group) Rep. By It's Leaders A.Sumathi and N. Santhi, # Gandhi Mandir, Naidupet, SPSR Nellore Dist- 524 126.
2. Smt. A.Sumathi W/o.A.Sekhar, Age: 34 years, Occ: Business, # Gandhi Mandir, Naidupet, SPSR Nellore Dist- 524 126.
3. Smt. N. Santhi W/o. N.Balachandra Reddy, Age: 45 years, Occ: Business, # Gandhi Mandir, Naidupet, SPSR Nellore Dist- 524 126.

PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted on 09-09-2025. You are hereby summoned to appear in the above Hon'ble Court on **09-09-2025,** at **10.30** a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the court//

SYED YAKOB
BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Madhuranagar Police Station, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.NO.429 OF 2024

Bank of Baroda, Chittoor Branch,
Rep., by its Chief Manager ...Plaintiff
-versus-
Salt Pepper Three, Tirupati rep., by its Partners V.Sathish Babu and others ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 1 AND 5

To
1. Salt Pepper Three, Tirupati rep., by its Partners Having business at D.No. 18-1249, Cellar Floor & 2nd floor, K.T.Road, Anna Rao Circle, Tirupati - 517501, Tirupati District.
2. Smt.B.Suneetha w/o D.K.Raghuram, D.No.23-585, Sathyanarayanapuram, Kongareddipalli, Chittoor, Chittoor District.

Sir, Please take notice that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to 8.10.2025 for your appearance. If you have got any objection you may appear on 8.10.2025 at 10.30 A.M. either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

Sd/-**M.SUBRAMANYAM REDDY,**
Advocate for Plaintiff
Chittoor, Date: 03.09.2025

IN THE COURT OF PRL CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
I.A. NO.205 OF 2024
O.S.NO.747 OF 2019

Between :
P Lakshmi ...Petitioner/Plaintiff
And
K.Badraiah & others ..Respondents/ Defendants

NOTICE TO PROPOSED 6th DEFENDANT

To
K.Rambabu, S/o late K.Sankaraiah,
R/at Jangalapalli Village.
Yadamari Mandal,
Chittoor District

Sir,
The above named petitioner/plaintiff filed the above I.A. to implead you as 6th defendant in the above suit and the above matter stands posted to **19-09-2025** for your appearance before the said court. Please be present before the said court on the said date at about **10-30 AM** and to raise objections if any either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as exparte

Sd/-**N VISWANATHA REDDY**
Advocate for Petitioner/Plaintiff
Date: 02.09.2025, Place: Chittoor

IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION) CHITTOOR
O.S.NO. 878 OF 2024

Between:
D. Dilshad ....Plaintiff
And:
S. Balashahid ....Defendant

SUMMONS TO DEFENDANT

To
S. Balashahid, S/o Late S. Johni Shahed, residing at C/o K. Giri Babu, S/o Late K. Thyagarajan, New Building, Konapalli Village, Periambadi Post, Yadamari Mandal, Chittoor District.

Sir,
Please take notice that the above case is posted to **07-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **07-10-2025 at 10.30 A.M.** Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 07-10-2025

Sd/- **K. SIVAJI,** B.A.,LLB.
Advocate,CHITTOOR

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఇటీవల విడుదల అయిన నీట్ పరీక్షలో 3200 ర్యాంక్ తో నెల్లూరు ఏ .సిసుబ్బారెడ్డి కళాశాలలో మెడికల్ సీట్ సాధించిన బల్లవోలు గ్రామం, దళిత కుటుంబానికి చెందిన ఇన్నమాల జననిని ఎమ్మెల్యే సునీల్ కుమార్, క్యాంప్ కార్యాలయంలో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, మెడికల్ సీట్ సాధించిన జనని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జనని విద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. స్థానిక నాయకులు కూడా మరో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - ఏర్పేడు : ఏర్పేడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, రామచంద్ర నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించారు. గురువులను ఘనంగా సత్కరించారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిజమైన ఉపాధ్యాయుడు యువతను ఇన్స్పైర్ చేయగలడన్నారు.ఈ కార్యక్రమంలో ముని లక్ష్మి, భాను ప్రకాష్, మోహన్ బాబు, ధరణి కుమారి, మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లకు ఉత్తమ బోధకుల పురస్కారం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి చెందిన ఐదు మంది ప్రొఫెసర్లు ఉత్తమ బోధకులు పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రొఫెసర్ వెంకటకృష్ణ (ఎంసీఏ), ప్రొఫెసర్ వై.ఎస్. శారద (ఇంగ్లీష్), ప్రొఫెసర్ జోత్స్న (జీవ సాంకేతికశాస్త్రం), ప్రొఫెసర్ అరుణ (హోమ్ సైన్స్), మరియు ప్రొఫెసర్ రమ్య కుబేర్ (ఫార్మసీ) గార్లు ఈ గౌరవాన్ని అందుకోనున్నారు. ఈ పురస్కారాన్ని రేపు విజయవాడలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రదానం చేయనున్నారు. వీరి విజయం బోధన, పరిశోధన, విద్యార్థుల మార్గదర్శనంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనీ, బోధన, బోధనేతర సిబ్బంది అందరూ విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ గౌరవం విశ్వవిద్యాలయ నాణ్యత, మహిళా శక్తీకరణను ప్రతిబింబిస్తుందని విసి అన్నారు.

ఆదర్శనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్

ప్రజాశక్తి -ఏర్పేడు : ఆమందూరు మోడల్ ప్రైమరీ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలను అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి ఏ. దయాకర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి ప్రేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేపల్లి స్ఫూర్తితో..

పల్లం పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

■ టి.ఆనంద్, ప్రధానోపాధ్యాయులు, పల్లం హై స్కూల్

ప్రజాశక్తి - ఏర్పేడు : డా. సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో.. పల్లం హై స్కూలును ఆదర్శ పాఠశాలగా గుర్తింపును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని పల్లం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. ఆనంద్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన చేపట్టిన సంస్కరణలను ప్రజాశక్తితో పంచుకున్నారు. 2009లో బేరు కుప్పం జడ్పీహెచ్ఎస్‌లో మొదలై ఆరు సంవత్సరాల కాల వ్యవధిలో పాఠశాలకు అనుసంధానంగా ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌ను, ఓపెన్ స్కూల్, జోనల్ గేమ్స్ తీసుకురావడంతో పాటు మూడు సంవత్సరాల పాటు దాతల సహాయంతో 300 మంది విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రేణిగుంట మండలం, కరకంబాడిలో 2015 ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి దాతల ప్రోత్సాహంతో పాఠశాల అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. వివిధ ట్రస్టులు, ఎన్జీవోల సహాయంతో కోటి 30 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 2023 సంవత్సరంలో బదిలీలలో భాగంగా ఏర్పేడు మండలం పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడం జరిగిందన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం, ఆట పోటీలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు సక్రమంగా ఉంటేనే వారి విద్యా ప్రమాణాల మెరుగుకు పునాది వేసినట్లు అవుతుందన్నారు. ఈ కోణంలో పాఠశాల అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు తమ విద్యార్థులు ముగ్గురు ఎంపిక అయ్యారని, రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో తమ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచారని, పూర్వ విద్యార్థి సహాయంతో రూ.3 లక్షలతో భువన మందిరాన్ని నిర్మిస్తున్నామన్నారు. రూ.5 లక్షలు ఎంపీ నిధులతో బాలికల మరుగుదొడ్లు, బ్లడ్ డొనేషన్ క్యాంపు, 32 గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. ఇటీవల పదవ తరగతిలో 540 మార్కులు సాధించిన విద్యార్థిని తులసి షైనింగ్ స్టార్స్ అవార్డును అందుతుందని, శ్రీలంక ప్రతినిధులు తమ పాఠశాలకు రావడం జరిగిందని, ఇక్కడ బోధించే విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తమ ప్రధానోపాధ్యాయ ప్రస్థానంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ, పాఠశాలలను అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు గాను 2024లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.



సీఎం చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న ఆనంద్ (ఫైల్ ఫోటో)

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: సమాజానికి దిశా నిర్దేశం చేసే గురువులు మార్గదర్శకులుగా, బోధకులుగా క్రమశిక్షణతో విద్యార్థులను నడిపించే గురు స్థానం గొప్పదని మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రయ్య, జగన్నాథం సభాధ్యక్షతన నిర్వహించారు. మండలంలో పలు పాఠశాలల్లో పనిచేస్తున్న 14 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఉత్తమ ఉపాధ్యాయులుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య, హరిప్రియ, వాణిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారతి, వరలక్ష్మి, నాగస్వాతి, సురేష్, మీర్జాన్ భీ, కవిత,స్వరూప, మాధవి, బాలకృష్ణ , సురేష్ బాబు, ధనుంజయ, షర్మిల, ముని స్వామి, గోవర్ధనన్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు యువశ్రీ మురళి, వెంకటేష్, సురేష్, శారదమ్మ, లక్ష్మయ్య, జగన్నాథం, గజేంద్ర , కళ్యాణి, శ్రీహరి, సుబ్బారావు, వేణుగోపాల్, గిరి, బాలసుబ్రమణ్యం,తిరుమల రావు, లీలా ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో బొజ్జల కృషి వెలకట్టలేనిది

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని విద్యాలయాల కేంద్రంగా తీర్చిదిద్దడంలో గత 30 ఏళ్లుగా బొజ్జల కుటుంబం చేస్తున్న కృషి వెలకట్టలేనిదని టిడిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి కేంద్రంగా నవోదయ కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకొచ్చిన సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గురువారం టిడిపి బీసీ విభాగం నాయకులు ఘనంగా సత్కరించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తికి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల, ఐఐటి, ఐసెర్ కేంద్రాలు వచ్చాయని ఉమేష్ రావు గుర్తు చేశారు. అయితే వైసీపీ పాలనలో విద్యారంగం పూర్తిగా అటకెక్కిందనీ, స్కిట్‌ను మూతపడేటట్లు చేశారని మండిపడ్డారు. గోపాలకృష్ణారెడ్డి ఆదర్శాలను పునికి పుచ్చుకున్న ఆయన కుమారుడు సుధీర్ రెడ్డి స్కిట్ కి తిరిగి ప్రాణం పోశారని కొనియాడారు. అక్కడితో ఆగకుండా శ్రీకాళహస్తిలో ప్రతిష్టాత్మక నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కంకణం కట్టుకోవడం శ్రీకాళహస్తి ప్రజలు గర్వించదగ్గ విషయమని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేకు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని బహుకరించారు. దశరథాచారి, మిన్నల్ రవి, రంగినేని చెంచయ్య నాయుడు, పేట బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రామిరెడ్డి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా చంద్రగిరి పట్టణం, పాతపేట, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రామిరెడ్డి ఎంపికయ్యారు. విద్యా బోధనకు చేసిన కృషి, సమాజంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన దానికి ఫలితంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. రామిరెడ్డి ఉత్తమ జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా నిలవడం ఎంతో అభినందనీయమని పలువురు ఆయనను అభినందించారు.

బ్యాంకు ఖాతాలు పునరుద్ధరించుకోండి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): మండలంలో ఉన్న రైతులు చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లో అకౌంట్ కలిగి ఉంటే వారు వెంటనే శ్రీకాళహస్తి, గాంధీ వీధిలో ఉన్న సహకార బ్యాంకులో అకౌంట్ పునరుద్ధరించుకోవడానికి ఆధార్ కార్డ్, ఒక ఫోటో తీసుకొని వెళ్లి దరఖాస్తు పత్రంలో సంతకాలు చేసి ఇస్తే, వారి అకౌంట్లు పునరుద్ధరించబడతాయని సింగిల్ విండో సీ.ఈ.వో చిరంజీవి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుడే కీలకం

ప్రిన్సిపాల్ చంద్రమౌళిని సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుడు ప్రముఖ పాత్ర పోషిస్తాడని, విద్యార్థి జీవితానికి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడని డాక్టర్ బి.చంద్రమౌళి పేర్కొన్నారు. భారతదేశ రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5వ తేదీని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. అయితే ఈనెల సెప్టెంబర్ 5 వ తేదీ శుక్రవారం మిలాడినబి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెలవును ప్రకటించింది. కాబట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో సెప్టెంబర్ 4 వతేది, గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పమాలవేసి నివాళులు అర్పించారు. తర్వాత ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళిని కళాశాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ, డాక్టర్ పి.సుజన, డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, డాక్టర్ ఏ.దేవకి తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్.కే.ఆర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శివప్రసాద్ మాట్లాడుతూ విద్య సమాజానికి పునాది అని, ఉపాధ్యాయులు దాని రూప శిల్పులని సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలిపారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, డాక్టర్ గోవింద్ సురేంద్ర, డాక్టర్ ఝాన్సీ వాణి, డాక్టర్ బి. పీర్ కుమార్, రవిరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. నారాయణ రాజులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవలు విద్యార్థి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కోటేశ్వరరావు, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ మైమూన్, డాక్టర్ శైలజ, కిరణ్మయి, కృపా కరుణ వాణి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్కే వీక్షా ది స్కూల్‌లో గురుపూజోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి, బైరాగిపట్టె ఆర్చ్ దగ్గర ఆర్.కె.వీక్షా ది స్కూల్‌లో గురువారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో స్కూల్ చైర్మన్ డా. తాతి రెడ్డి రామకృష్ణ రెడ్డి ముఖ్య ప్రసంగం చేశారు. గురువు పాత్ర, క్రమశిక్షణ, విద్యార్థుల్లో విలువల ప్రతిష్టను పెంపొందించే అవసరాన్ని స్పష్టంగా వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఆర్.కె. విమల, డా. సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించి, గురువుల గౌరవం, నైతిక విలువల ప్రాముఖ్యతను ఎల్లప్పుడూ పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఆమె మాట్లాడుతూ "ప్రతీ విద్యార్థి జీవితంలో గురువు మార్గదర్శకుడుబీ కేవలం పాఠాలను మాత్రమే కాక, మన సంస్కారాలను, ఆచారాలను కూడా మనకు బోధిస్తారు. వాటిని గౌరవిస్తూ, మన జీవితంలో అమలు చేసుకోవడం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. కార్యక్రమంలో మధు , రాజేష్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని ఉల్లాసభరితంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగస్థల ప్రదర్శనలు, సంగీతం, నాటికా ప్రదర్శనలు ద్వారా గురువుల కృషిని గౌరవిస్తూ, వారిని స్మరించుకోవడం ఆనందంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్‌కు ఉత్తమ విద్యాశాఖ అధికారి పురస్కారం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండలంలో 8 సంవత్సరములుగా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ ఉపాధ్యాకులతో స్నేహభావంతో మెలుగుతున్నానన్నారు. ఈ ప్రతిభా పురస్కారాలకు జిల్లాలో ఎనిమిది మంది ఎంపిక కాగా వారిలో రవీంద్రనాథ్ ఎంపిక అవడంతో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - రామచంద్రపురం: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధాతలు ఉపాధ్యాయులని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పుస్తకాల నుండి మాత్రమే కాక, జీవిత అనుభవాలను మేళవించి పాఠాలు నేర్పుతారని చెప్పారు. విద్యార్థులకు క్రమశిక్షణ, అంకితభావం నైతిక విలువలను తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మార్కొండయ్యనాయుడు, జయవేలు, ఉపాధ్యాయులు నాగేశ్వర్ నాయుడు, పివిఎస్ఎన్ రాజు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులే దేశ సంపద

ప్రజాశక్తి - క్యాంపస్ : అధ్యాపకులే దేశనిర్మాతలు, అధ్యాపకులే దేశసంపద అని ఎపి స్కిల్ డెవలెప్మెంట్ కార్పోరేషన్ భూతపూర్వ చైర్మన్ డా.కె.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో "సాంకేతికత ద్వారా విద్యావ్యవస్థ బలోపేతం, శిక్షాక్షేత్రంలో నూతన సాంకేతిక విధానాలు ఆవిష్కరణలు" అనే అంశంపైన అంతర్జాతీయ సదస్సు సమాపనోత్సవం విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎపి స్కిల్ డెవలెప్మెంట్ కార్పోరేషన్ భూతపూర్వ చైర్మన్ డా.కె.లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ ఆధునిక కాలంలో విద్యావ్యవస్థలో టెక్నాలజీ అవసరతను వివరించి, దానితో పాటు గురువు స్థానాన్ని గొప్పతనాన్ని ఉదాహరణలతో వివరించారు. వర్సిటీ ఉప కులపతి ఆచార్య జియస్ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృతాన్ని విశ్వవ్యాప్తం ఈ మూడురోజుల జాతీయ సంగోష్ఠి ఇక్కడ నిర్వహించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ప్రొ.పి.వెంకటరావు, ఎడ్యుకేషన్ విభాగాధ్యక్షులు ప్రొ. గోవింద పాండే, నేపాల్ నుండి విచ్చేసిన డా.గజేంద్రమని ధుంగణ, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల, కార్యక్రమ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

సంక్షేమ హాస్టల్ వసతుల పరిశీలన

ప్రజాశక్తి - ఏర్పేడు : ఏర్పేడు మండలం, పల్లం సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని మండల సిపిఎం నాయకులు బుధవారం వసతి గృహాలను సందర్శించారు. ఈ మేరకు అధ్వానంగా వెల్ఫేర్ హాస్టల్ అనే శీర్షికతో కథనం ప్రజాశక్తి దినపత్రికలో గురువారం ప్రచురతమైంది. ఈ కథనానికి స్పందించిన వైద్యాధికారులు పల్లం హాస్టల్‌ను తనిఖీ చేశారు. తాగునీటి ట్యాంకును పరిశీలించి శుభ్రం చేయించారు. నీటి సౌకర్యం లేని టాయిలెట్ల సమస్యను త్వరలో పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. వారానికి ఒకసారి హాస్టల్ తనఖీ చేస్తామని, పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. హౌస్ కీపర్ ను కూడా నియమించారు. ఈ తనిఖీలో ఏర్పేడు మెడికల్ ఆఫీసర్ డా. శివ ప్రియ, కే సుబ్బరాయుడు (ఎం పి హెచ్ ఎస్), బి ఎం తులసీరామ్ (హెల్త్ అసిస్టెంట్), కే లక్ష్మీదేవి (ఎమ్మెల్యే హెచ్ పి), పి లక్ష్మి ఏఎన్ఎం, పి మోహన ఏఎన్ఎం, యు.ప్రసన్న ఆశ వర్కర్ పాల్గొన్నారు.

కందిపప్పు జాడేదీ..?

- రేషన్ షాపులకు సరఫరా లేదు
- ఎప్పుడు ఇస్తారో తెలియదు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రజలు నిత్యం వాడే సరుకులలో కందిపప్పు ఒకటి. కందిపప్పు ధర ఆకాశాన్నంటిన రోజుల్లోనూ ఖచ్చితంగా ఇంట్లో రెండు, మూడు రోజులకు ఒక్కసారైనా పప్పు వాడాల్సిందే. అలాంటి నిత్యవసర సరుకును గత ప్రభుత్వం పేదలకు రేషన్ దుకాణాల ద్వారా అప్పుడప్పుడైనా సరఫరా చేసేవారు. వివిధ కారణాలతో ఎన్నికలకు కొన్ని నెలల ముందు కంది సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఎన్నికల్లో కూటమి పార్టీలు గెలిచి ఏడాదిన్నర కావస్తున్నా, ఇప్పటికీ రేషన్ దుకాణాల్లో కంది పప్పు కనిపించడం లేదు. ఎప్పుడు అందుబాటులోకి తెస్తారో కూడా తెలియని సందర్భాలు నెలకొన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లలో కందిపప్పు ధర రూ.118 వరకు ఉంది. పేద, మధ్య తరగతి ప్రజలు కందిపప్పు కొనలేని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అందిస్తున్న రేషన్ బియ్యం మోతాదును తగ్గించి అయినా కందిపప్పు ఇవ్వాలని కోరుతున్నారు. కంది సరఫరా గురించి లబ్ధిదారులు డీలర్ల వద్ద వాకబు చేస్తున్నా.. సరియైన సమాధానం లేకపోవడంతో ఆవేదన చెందుతున్నారు . కొందరు కార్డు దారులు బియ్యం ఒక్కటి ఇస్తే ఏమి చేసుకోవాలి, కుటుంబానికి సరిపడా కందిపప్పును అందించాలని డీలర్ల దగ్గర తమ ఆవేదన తెలుపుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, అధికారులు పేద, మధ్య తరగతి ప్రజల ఆవేదనను పరిగణలోకి తీసుకొని రేషన్ దుకాణాల ద్వారా కంది పప్పు సరఫరా చేయాలని కోరుతున్నారు.

కందిపప్పు లేదట..!

రేషన్ షాపుల్లో బియ్యం, చక్కెర మాత్రమే ఇస్తున్నారు. కందిపప్పు అడిగితే ప్రభుత్వం నుంచి రాలేదని డీలర్లు చెబుతున్నారు. గతంలో రేషన్ షాపులలో రూ.67లకే కందిపప్పు ఇచ్చేవారు. దీనివల్ల కుటుంబానికి కొంత ఆసరాగా ఉండేది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు చొరవ చూపి పేద కుటుంబాలను ఆదుకోవాలి.

- పి. పట్టమ్మ , అశోక్ నగర్, గూడూరు

పేదలకు పంపిణీ చేయాలి

రేషన్ షాపుల్లో కందిపప్పు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అధికారం లోకి వచ్చాక ప్లేటు ఫిరాయించారు. నిత్యవసర సరుకు అయినా కందిపప్పును రేషన్ కార్డుదారు లకు అందించడం సర్కారు బాధ్యత. పేదలకు అవసరమైన కందిపప్పును రేషన్ దుకాణాలకు అందజేసి పేదలకు పంపిణీ చేయాలి.

- జోగి శివకుమార్, సిపిఎం గూడూరు శాఖ కార్యదర్శి

నమ్ముకున్న వారికే పదవులు : బొజ్జల

ప్రజాశక్తి - రేణిగుంట: క్రమశిక్షణతో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి 30 ఏళ్లుగా పార్టీకు సేవలందిస్తున్న వారికి పదవులు లభించాయని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీగా నినాదాలతో ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సింగిల్ విండో చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సింగిల్‌విండో సొసైటీ చైర్మన్ మెంబర్లుగా ఎన్నికైనవారు అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందించాలని కోరారు. బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పార్టీని నమ్ముకుని 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ చిత్తశుద్ధి కలిగిన వీరికి పదవులు ఇవ్వడం ఆనందకరమన్నారు. సింగల్ విండో భవనానికి త్వరలోనే శ్రీకారం చేపడుతున్నామన్నారు. పార్టీ నాయకులకు పార్టీలు ఎప్పుడు ద్రోహం చేయదన్నారు. రైతన్నలకు, పేదవారి హౌసింగ్ లోన్ కు, సింగిల్ విండో సభ్యులు అర్హులైన ప్రతి ఒక్కరు వారికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు బుజ్జి నాయుడు, చెర్లో పల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునస్వామి నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, చిన్నారెడ్డి, నీలకంటారెడ్డి, హరి రెడ్డి, నాదముని రెడ్డి, డాక్టర్ మర్దాల రవిబాబు, బొబ్బిలి రెడ్డి, నెల్లూరు సుబ్రమణ్యం, దేవళం రమణ, కొరియర్ రవి, కృష్ణాపురం చంద్రయ్య, పాడి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌గా వీరాపురం భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: టిడిపి సీనియర్ నాయకులు వీరాపురం భాస్కర్ రెడ్డికి సింగిల్ విండో చైర్మన్‌గా పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గతంలో ఎన్నడు లేని విధంగా పసుపు తోరణాలతో అలంకరించి అడుగడుగున తెలుగు తమ్ముళ్లు భారీగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసిన వీరాపురం భాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిమానులతో పట్టణంలో భారీ ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరాపురం భాస్కర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వీరాపురం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి పదవి లభిస్తుంది అనడానికి తానే నిదర్శనం స్పష్టం చేశారు. క్రమశిక్షణతో పార్టీకి సేవలు అందిస్తే పదవులు కచ్చితంగా వస్తాయన్నారు. తనకు సింగిల్ విండో చైర్మన్ పదవి అందజేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మునిచంద్రారెడ్డి, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్నారెడ్డి, బుజ్జి నాయుడు, ఓబుల్ రెడ్డి, మహబూబ్ బాషా, నెల్లూరు సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సుబ్రహ్మణ్యంకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి క్యాంపస్ లోని అగ్రోనమీ విభాగం ప్రొఫెసర్ డా.డి.సుబ్రహ్మణ్యం గారు, బోధన, పరిశోధన మరియు విస్తరణ విభాగాలలో ఆయన చేసిన విశేష కృషికి గాను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5, 2025న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2025ను అందుకోనున్నారు. వ్యవసాయంలో కలుపు మొక్కల యాజమాన్యంపై ఆయనకు ప్రత్యేక పరిజ్ఞానం ఉంది. వివిధ పంటలలో కలుపు మొక్కల యాజమాన్య అంశాలపై ఆయన 42 మంది ఎం.ఎస్సీ (అగ్రి) మరియు పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం, ఇద్దరు పీహెచ్‌డీ విద్యార్థులు మరియు ఇద్దరు ఎం.ఎస్సీ (అగ్రి) విద్యార్థులు వివిధ వరి సాగు పద్ధతులలో కలుపు మొక్కల డైనమిక్స్, డ్రోన్‌లతో కలుపు మందుల పిచికారీ, సేంద్రీయ కలుపు యాజమాన్య అంశాలపై పనిచేస్తున్నారు.

మెటర్నటీ హాస్పిటల్లో అన్నమాచార్య సంకీర్తనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తి భావాలను నింపేందుకు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రభుత్వ మెటర్నటీ హాస్పిటల్లో ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజులపాటు అన్నమాచార్య సంకీర్తనలు, హరికథ గానం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ లత తెలిపారు. 5వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ప్రాజెక్టు గాత్ర కళాకారుడు సుబ్రహ్మణ్యం బృందం అన్నమాచార్య సంకీర్తనలను ఆలపిస్తారన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల, సిఎంఓ డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి విజ్ఞప్తి మేరకు ప్రాజెక్టు తరఫున ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

ప్రజాశక్తి- ఏర్పేడు : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని విజయవాడలో, గుడిమల్లం ఆలయ ఈవో కె రామచంద్రారెడ్డి కలిసి ఆలయానికి రావాల్సిందిగా కోరుతూ ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందించారు.

వినాయక చవితి వేడుకల్లో మేయర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి అధ్వర్యంలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగిన వినాయక చవితి 9వ రోజు నిమజ్జన కార్యక్రమం. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని వినాయక లడ్డును నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి వినాయక స్వామి పూజలు నిర్వహించి అనంతరం లడ్డు వేలం వెయ్యడం జరిగింది. ఊట గుంట వినాయక ట్రస్ట్ పవర్ యూత్ వారు లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు.మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఊటగుంట వాస్తవ్యులు ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించడం విశేషం అని తెలియజేశారు. 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి వారి కుటుంబ సభ్యులు మేయర్ డాక్టర్ శిరీషను ఘనంగా ఆహ్వానించి, సన్మానించారు. అనంతరం గణపయ్యకు పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో నగర మేయర్ డాక్టర్ శిరీష తో పాఊ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కి ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 29వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు మరియు వినాయక ట్రస్ట్ పవర్ యూత్ వారు ఏర్పాటుచేసిన జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష కేక్ కటింగ్ చేసి యూత్ కి, మహిళలకి, విద్యార్థులకు పంచి పెట్టారు.

ఎస్వీయూలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శ్రీనివాస ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఇంచార్జీ ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందారని పొందారని అన్నారు. అబ్దుల్ కలాం ఉపాధ్యాయుడిని క్యాండిల్ వెలుగుతో పోల్చారని, తాను కరగుతున్నా వెలుగునిచ్చేది గురువని వారు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. యస్వీయూలో సాంకేతికత బాగా వృద్ధి చెందిందని, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ గురువులు నిత్య విద్యాదాతలని, గురువును దేవుడిగా మనం భావిస్తామని అన్నారు. టెక్నాలజీకి అనుగుణంగా మనం మారాలని,యస్వీయూలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి మాట్లాడుతూ అలెగ్జాండర్ తన తల్లి, గురువు నుండి అనేక విషయాలను నేర్చుకున్నానని చెప్పిన విషయాన్ని గుర్తుచేసారు. మన చిన్నతనంలో పాఠాలు చెప్పిన గురువులు మన స్మృతి పథంలో నిలిచిపోయారని అన్నారు. ఈ సందర్భంగా 2024 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఆచార్య సుచరిత, ఆచార్య రాజశేఖర్లను సన్మానించారు. విశ్వవిద్యాలయం నుండి 2025 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన (ఆర్ట్స్)ఆచార్య ప్రయాగ, ఆచార్య చంద్రశేఖరయ్య, ఆచార్య నారాయణ,డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత, (సైన్స్)ఆచార్య చంద్రాయుడు, ఆచార్య జ్యోతి, ఆచార్య సరోజమ్మ,ఆచార్య నాగజ్యోతి, డాక్టర్ హేమలత రుద్రమదేవి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమిస్తే విజయం సాధ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు నిరంతరం పరిశ్రమించి సబ్జెక్టులో పట్టు సాధిస్తే విజయం తప్పనిసరిగా సాధ్యమవుతుందని కౌటిల్య సంస్థ డైరెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. తిరుపతి కరకంబాడిలోని శ్రీ వేంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో (ఎస్విసిఈ) లో బి.టెక్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్‌లు పొందిన నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్, ఇండక్షన్ కార్యక్రమం కౌటిల్య సంస్థ ఆధ్వర్యంలో "ఉద్యోగ సామ్యార్థ నైపుణ్యాలు, లైఫ్ స్కిల్స్ పై మూడు రోజుల శిక్షణ అన్ని బ్రాంచుల విద్యార్థులకు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌటిల్య సంస్థ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు భవిష్యత్తులో తమ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని చాలా మంది భయపడుతున్నారు, కానీ ఈ వారంలో నిర్వహించిన ఒక సర్వేలో పది మంది కృత్రిమ మేధ నిపుణలకు మార్కెట్‌లో ఒక్కరే దొరుకుతున్నారని వివరించారు. బి.టెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు తమ ఖాళీ సమయాలలో మొదటి నుండే ఈ సామ్యర్థాలపై దృష్టి పెట్టడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్– డాక్టర్ ఎన్.మనోహర్ రెడ్డి, డాక్టర్ ఎం.కళ్యాణ్ కుమార్, ప్లేసెమెంట్ ఆఫీసర్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ గవర్నెన్స్ లక్ష్యసాధనకు 'మనమిత్ర'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను అందించాలన్న లక్ష్యంతో డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా ప్రభుత్వ సేవలు అన్నింటిని వాట్సాప్ గవర్నెన్స్ ఫ్లాట్ ఫామ్ (9552300009) నిర్ణయించిన నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయ శాఖ సిబ్బంది ద్వారా ప్రతి శుక్రవారం ప్రజల వద్దకు వెళ్లి వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని డిఎల్డిఓ జి.వి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న 709 ప్రజా సేవలను వివరించి వారి చేత ఉపయోగించేలా సహాయం చేస్తారన్నారు. ఒకవేళ శుక్రవారం సెలవు రోజుగా ప్రకటించబడితే మరుసటి రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు.

మోసపోతున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు డివిజన్‌లో నగరి, నాగలాపురం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో 3045 యూనియన్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి పుత్తూరు అధ్యక్షులు ఎం.శివప్రసాద్, నగరి అధ్యక్షులు మూర్తి, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, నగరి వర్కింగ్ అధ్యక్షుడు వర్మ అధ్యక్షత వహించారు. రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ఎం.సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న 25 వేల కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు వాగ్దానం చేస్తూనే ఉన్నాయని, కానీ అమలు మాత్రం జరగలేదని విమర్శించారు. కోర్టు తీర్పులు కార్మికుల పక్షానే ఉన్నప్పటికీ, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని కార్మిక సంఘాలు మండిపడ్డాయి. విద్యుత్ సంస్థల్లో మూడో పార్టీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పులను అమలు చేసి కార్మికులను శాశ్వతం చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. భవిష్యత్తు ఉద్యమ పిలుపు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ 9న విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరగబోయే రాష్ట్ర కమిటీ సమావేశంలో 13 జిల్లాల స్థాయి ఉద్యమ కార్యక్రమాలు ఖరారు చేస్తామన్నారు. అన్ని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, డివిజన్ కమిటీ నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలి అని పిలుపునిచ్చారు.

స్పైస్ జెట్ విమానం రద్దు.. సమాచారం లేదని ప్రయాణీకుల నిరసన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: రేణిగుంట నుండి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం రద్దవడంతో ప్రయాణీకులు విమానాశ్రయంలో నిరసనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుండి గురువారం రాత్రి 8 గంటలకు రేణిగుంట విమానాశ్రాయానికి చేరుకుని, తిరిగి హైదరాబాద్‌కు 8.45 గంటలకు వెళ్లాల్సిన విమానం రద్దవడంతో, విమానం కోసం వేచి చూస్తున్న 60 మంది ప్రయాణీకులు విమానాశ్రయంలో సిబ్బందితో వాగ్వాదానికి దిగి, అక్కడే బైటాయించారు. విమానం రద్దు విషయం ముందుగా సమాచారం కూడా ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. సాయంత్రం నుండి వేచి చూస్తున్నామని, కనీసం తమకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత విమానాశ్రయ సిబ్బందికి లేదాని మండిపడ్డారు. ఎటువంటి ప్రత్యామ్నాయం కల్పించకపోవడంతో సహనం కోల్పోయారు. నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న స్పైస్ జెట్ మేనేజర్ నాగరాజు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మైనారిటీలకు న్యాయం చేయాలి

దాడిని ఖండించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి- సత్యవేడు: ముస్లిం మైనారిటీలపై, వారి ఇంటి పై జరిగిన దాడిని రాజకీయ, కుల, అహంకార, దాడి అని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి వెలుగు రమేష్ ఆరోపించారు. దాడి చేసిన వారే ముందస్తుగా, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి సత్యవేడు పోలీస్ స్టేషన్లో దాడికి గురైన బాధ్యులపైనే కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. విచక్షణ రహితంగా మహిళలని కూడా చూడకుండా దాడి చేయటం అమానుషమన్నారు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చినప్పటికీ అనుమతి ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈన కుమారుడు షేక్ షరీఫ్ డ్రైవర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, ఈ క్రమంలో ఆదివారం లారీ తీసుకుని ఇంటికి వస్తుండగా వీధి మలుపు వద్ద గ్రామానికి చెందిన పుష్ప అనే మహిళ ఇంటికి గోడకు లారీ తగిలి కొన్ని రాళ్ళు తొలగిపోయాయని బాధితురాలు తెలిపారు. దీంతో ఆగ్రహించాన పుష్ప సోదరుడు అల్లాస్వామి రెడ్డి షరీఫ్‌ను నానా బూతులు తిడుతూ దూషించాడు. దీంతో షరీఫ్ జరిగిన దానికి నేను బాద్యత వహిస్తానని, కొత్త దిమ్మి కట్టి స్తానని చెబుతున్నా వినిపించు కోకుండా రాయలేని పదజలంతో దుహించాడు. అంతటితో ఆగకుండా ఇంటికి వెళ్లిన అల్లాస్వామిరెడ్డి అతని కుమారులు చిరంజీవి, దిలీప్ వారి బంధువులు చరన్, చంద్రశేఖర్, సురేష్, జనసేన నాయకులు సాయి, రాఘవేంద్ర, సుబ్రహ్మణ్యం, మంజులమ్మ, పుష్ప 30 మందికి పైగా వారి బంధువుల్ని తీసుకువచ్చి తమ ఇంటి పై మూ కుమ్మడిగా దాడికి పాల్పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెతో పాటు ఆమె కోడళ్ళు రజియ, సుమయా బానులను మహిళలని కూడా చూడకుండా బండ బూతులు తిడుతూ దాడికి దిగి, మా ఇంటి పైకి రాళు విసిరి, ఇంటికి కిటికీలు, తలుపులను పగల కొట్టి ధ్వంసం చేసి, బీభత్సం సృష్టించారని తెలిపారు. ఈ ఘటనలో గ్రామ సర్పంచ్ శిరీష భర్త శ్రీనివాసుల రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొని ఊర్లో వారిని రెచ్చగొట్టి మాపై జరుగుతున్న దాడిని మరింత ప్రోత్సహించాడని ఆరోపించారు. ఈ విషయమై న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. మాపై దాడి చేసిన వారికే వత్తాసు పలుకుతూ తిరిగి మాపైనే కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలు ఆవేదనకు గురై అనంతరం పత్రిక విలేకరులను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి, సంబంధిత ఆధారాలను చూపించి ఆవేదనను వెళ్ళగక్కారు. అనంతరం బాధితులు డిఎస్పిని సంప్రదించి జరిగిన సంఘటనకు సంబంధించిన ఆధారాలన్నీ సమర్పించగా, కేసును నమోదు చేస్తామని పోలీస్ అధికారులు హామీ ఇచ్చారు. సామాన్యులకు ఒక న్యాయం రాజకీయ, కుల, ఆర్థిక పలుకుబడి ఉన్న వారికి ఒక న్యాయంగా కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యవేడు ఎస్సై రామస్వామిని వివరణ కోరగా

బైకు దొంగ అరెస్ట్ మోటార్ సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - రేణిగుంట : పట్టణంలోని విన్నారీ సర్కిల్ సర్కిల్ వద్ద బైక్ దొంగను అరెస్ట్ చేసి పది మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ బైకులు చోరీకి గురి అవుతున్నాయని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తమ పర్యవేక్షణలో సిఐ జయచంద్ర, ఎస్ఐ నాగరాజు తమ సిబ్బందితో పక్క ప్రణాళికను ఏర్పాటు చేశారన్నారు. నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండలం, ముదివర్తి పాలెం, హరిజనవాడ చెందిన దొడ్ల సంతోష్‌ను విన్నారి సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకున్నమన్నారు. ఇతని వద్దనుండి 5,70,000 విలువ గల 10 మోటార్ సైకిళ్ళనుస్వాధీనం చేసుకున్నమన్నారు. రేణిగుంట చంద్రగిరి అలిపిరి తిరుచానూరు భాకరాపేట నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులకు సంబంధించి మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు. బైక్ దొంగపై నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు 48 కేసులు నమోదయినట్లు తెలిపారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఐడి పార్టీ కానిస్టేబుల్ బారుషా, రాజశేఖర్ లకు డిఎస్పి నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, స్వాతి, స్టేషన్ రైటర్ చలపతి, ఐడిపార్టీ కానిస్టేబుళ్ల బారుషా, రాజశేఖర్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : కిలివేటి

ప్రజాశక్తి - నాయుడుపేట: ఈనెల 9వ తేదీ సూళ్లూరుపేటలో ఆర్డిఓ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సులూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. నాయుడుపేట లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయుడుపేట వైసీపీ నాయకులంతా పాల్గొన్న ఈ సమావేశంలో సంజీవయ్య కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. రైతులకు అవసరమైనప్పుడు యూరియా అందుబాటులో లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని, వెంటనే స్పందించి యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరత నేపథ్యంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీన సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అయన ప్రకటించారు. ఈ నిరసన ర్యాలీలో రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలిపునిచ్చారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తడ: తడ మండలం, రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఇతనికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందని జీఆర్ పి హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాస రావు తెలిపారు. మృతుడు పెద్ద గళ్ల నీలి రంగు చొక్కా ధరించి వున్నట్లు తెలిపారు. ఇతని మృతికి కారణాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. స్టేషన్ మాస్టర్ చూసి సమాచారం ఇవ్వడం తో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇతనిని ఎవరైనా గుర్తిస్తే సంప్రదించ వలసిందిగా రైల్వే పోలీసులు తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ వెంకటరత్నమ్మ సూచించారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర, కార్యక్రమంలో భాగంగా ఆమె గురువారం బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని పెద్ద పాలివేడు, విఎస్ పురం, బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలెవరూ చెత్తను బయట వేయకుండా తడి, పొడి చెత్తలను వేరు చేసి డస్ట్ బిన్లలో వేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఇంటి దగ్గరకు వచ్చినపుడు చెత్త అందివ్వాలన్నారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్తతో వర్మి కంపోస్టు ఎరువులను తయారు చేసి అమ్మకాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఏపీవో దేవర, సర్పంచి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి. రాఘవేంద్ర కోరారు. గురువారం ఆయన పుత్తూరు కోర్ట్ ఆవరణలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకాదాలత్ లో అధిక సంఖ్యలో రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను, అన్ని రకాల సివిల్ కేసులను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ సమావేశంలో జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ రమ్య సాయి, పుత్తూరు బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు గాలి సురేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తిరుపతి ప్రాంతీయ అధికారి పి. ప్రకాష్ రత్న బాబు సూచించారు. శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని వాంపల్లిలో గురువారం పల్లం శాఖ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

సదాశివరెడ్డి మృతికి కుమారస్వామి రెడ్డి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం, పైడిపల్లి గ్రామానికి చెందిన సదాశివకోన మాజీ చైర్మన్, వైసీపీనాయకుడు సదాశివరెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆర్కే రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి, వైసీపీ నాయకులు సదాశివరెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నింద్ర మండలం, అత్తూరు నుండి అగరం పేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి. రు. 1 కోటి 60 లక్షల నిధులు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మంజూరు చేయిoచ్చఆరు. గురువారం రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేస్తున్నందుకు ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ROYAL School of Information & Management Sciences
Approved by AICTE, Affiliated to S.V.University, Permitted by Govt. of A.P.
Opp.Chandragiri Fort, Chandragiri (M), Tirupati District - 517102
గురుబ్రహ్మ గురు విష్ణు: గురుదేవో మహేశ్వర:
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమ:
విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, చంద్రగిరి ప్రజలకు మా హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
MBA | MCA
ICET CODE: RSIC
BBA | BCA
1st Option: 17028
ADMISSIONS OPEN NOW
email : royalbschooltirupati@gmail.com
For Admissions Contact : 70325 55687

ఘనంగా చిత్తూరు టౌన్ బ్యాంకు

పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

ప్రమాణస్వీకారం చేస్తున్న టౌన్‌బ్యాంకు ఛైర్మెన్, డైరెక్టర్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అభివృద్ధి కోసమే ప్రజలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చిత్తూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్చార్జి కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిత్తూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కమిటీ ఛైర్మన్‌గా కాంద్ర రమేష్ నాయుడు, డైరెక్టర్లుగా సురేష్, నర్సింహులు, ఆన్సర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పకుండా గుర్తించి తగిన బాధ్యతలు అప్పగిస్తారన్నారు. ఛైర్మన్ కాంద్ర రమేష్ నాయుడు మాట్లాడుతూ నీతినిజాయితీతో చిత్తూరు కోపరేటివ్ టౌన్ బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతో పాటు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మదిలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజులు, టిడిపి నాయకులు చంద్రప్రకాష్, వెంకటేష్ యాదవ్, జయచంద్ర నాయుడు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ర్యాలీ

గంగాధర నెల్లూరు: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గురవారం పెనుమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ మనాయుడు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అరుల్ నాదన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గంగాధర నెల్లూరు నుంచి చిత్తూరుకు సుమారు 500 కార్లతో ర్యాలీ నిర్వహించారు. డైరెక్టర్లు కోదండ రెడ్డి, నియాఆజ్ అలీ, దేవరాజులు, లోకమ్మ, అరుణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, జీడి నెల్లూరు సొసైటీ త్రీ మెయిన్ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయుడు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి: ఎంపీపీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లతాబాలాజీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కలసి పనిచేయాలని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీడీవో చంద్రమౌళి అధ్యక్షన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడారు. మండలంలోని పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సలహాలను అధికారులు పాటించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశం దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. అనంతరం శాఖలవారిగా అధికారులు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, గోపిశెట్టిపల్లి ఎంపీటీసీ మురగయ్య తెలిపారు. అల్లాగుంట గ్రామంలో తాగునీటి సమస్య ఉందని, బోరు మంజూరు అయిందని అనుమతులిస్తే బోరు వేసుకుంటామని సర్పంచ్ సుందర్రాజు తెలిపారు. స్పందించి ఎంపీపీ వెంటనే అనుమతులు ఇచ్చి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీవో చంద్రమౌళిని ఆదేశించారు. అలాగే గాజంకి జాండ్ల పేటకు ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు కొన్నిచోట్ల అసంపూర్తిగా నిలిచి పోయిందని వెంటనే పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధించాలని సర్పంచ్ శేఖరెడ్డి కోరారు. కత్తెరపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భువనేశ్వరి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సరైన భవనాలు లేక వైద్య పరీక్షలు చేయడానికి ఇబ్బందిగా కరంగా ఉందన్నారు. మండలంలో బాల్య వివాహాలపై గ్రామాల్లో అవహాన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎంఈవో2 మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని బీడీ కార్మికుల కాలనీలో ఉన్న పాఠశాల పెచ్చులూడి పడుతున్నాయని, మర్మతులకు నిధులు విడుదల చేయాలని కోరారు. గోపిశెట్టిపల్లి ఎంపీపీ పాఠశాల భవనాలు నిరుపయోగంగా ఉందని, ఆ భవనాలకు ప్రహరీ నిర్మాణం చేసి అందులో లైబ్రరీ ఏర్పాటు చేయాలని గోపిశెట్టిపల్లి సర్పంచ్ కరుణశ్రీ కోరారు. ఇళ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి ఉద్యోగస్తులు ముందుకు రావాలని, వారి కేంద్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఉచితంగా అందించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని విదుత్ ఏఈ రామూర్తి తెలిపారు. సరహద్దు ప్రాంతాల్లో అక్రమంగా తమిళనాడుకు గ్రావెల్ తరలిస్తున్నారని, సమాచారం ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు పంచాయతీ సర్పంచ్ సుందర్రాజ్ ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. తహశీల్దార్ నాగరాజు స్పందించి తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానాలు విధిస్తామని అన్నారు. అనంతరం ఎంపీడీవా చంద్రమౌళి మాట్లాడుతూ ఆర్కేవీబీపేట, గోపిశెట్టి పల్లి పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యిందని అలాగే కత్తెరపల్లి పీహెచ్సీ ఆధునీకరణకు రూ.3.60లక్షలు నిధులు వచ్చాయన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ

రాళ్ళబూదుగూరును పర్యాటక కేంద్రంగా మారుస్తాం: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- శాంతిపురం: రాళ్ళబూదుగూరు లోని పురాతన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వందల సంవత్సరాల దేవాలయంను పునఃనిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.7.88కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. రాళ్ళబూదుగూరు పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి అన్ని విదాల కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. పనులు పూర్తిచేసి తరువాత సీఎం చేతుల మీదుగా కుంభాభిషేకం వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.11 లక్షల చెక్కును ఆలయ ధర్మకర్త ప్రశాంత్‌కు ఎమ్మెల్సీ అందించారు. మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాద నాయుడు, ప్రధాన కార్యదర్శి పీవీ నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయకుమార్, విజయరామిరెడ్డి, జీఎం రాజు, తిరుపతి గంగమ్మ గుడి ఛైర్మన్ రవిచంద్రబాబు, రెస్కో డైరెక్టరు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న

దాతలకు ఘనసత్కారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: స్థానిక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దాతలు కోరారు. గురువారం ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్లో విద్యార్థులకు వేడి నీళ్ల సౌకర్యం కల్పించేందుకు దాతలు ముందుకొచ్చారు. పాఠశాల ఆవరణంలోని ప్రార్థనా ప్రదేశంలో దాతల సహాయంతో రూ. 2.5లక్షలతో ఆ ప్రాంగణాన్ని మౌల్డింగ్ చేసి పునర్నిర్మించారు. రూ.8లక్షలతో సోలార్ హీటర్ సిస్టం, హైస్పీడ్ ఇంటర్నెట్, పాఠశాల పరిసరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టి పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిపి స్ట్రాటజీస్ ఆసియా వైస్ ప్రెసిడెంట్ సంజయ్, శైలజా, శ్రీసామ్, ఎస్ఎస్ఎస్ ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ రెనితా, అడ్వకేట్ అపర్ణాలను తల్లిదండ్రుల కమిటీ ఛైర్పర్సన్ విజయలక్ష్మి, వైస్ ఛైర్మన్ గజేంద్ర ఘనంగా సత్కరించారు.

మాజీ మంత్రికి జాతర కమిటీ ఆహ్వానం

ప్రజాశక్తి-విజయపురం (నగరి) : గంగజాతర ఉత్సవాలకు జాతర కమిటీ సభ్యులు గురువారం మాజీ మంత్రి ఆర్కేరోజాను ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామదేవతల ఉత్సవాలకు చీరసారెను గంగజాతర కమిటీ వారికి ఆమె అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, జాతర నిర్వాహకులు చిరంజీవిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఇంద్రయ్య, మదన శ్రీనివాసన్, కోలా బాలాజి పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం

నిందితుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో బాలికపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప గురువారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. సిఐ తెలిపిన మేరకు మండలం హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్న 11 ఏళ్ల విద్యార్థిని బ్రాహ్మణపల్లి హరిజనవాడకు చెందిన ప్రసాద్(40) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో పాఠశాలకు తీసుకెళ్తానని చెప్పి మామిడి తోటలోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని స్కూల్ వద్ద వదిలి ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరించి వెళ్లిపోయాడు. స్కూల్‌లోకి వెళ్లిని విద్యార్థిని ఉపాధ్యాయులకు విషయం చెప్పడంతో విద్యార్థిని తల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రెస్కో డైరెక్టర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి- శాంతిపురం: కుప్పం రెస్కో పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవ వేడుకలకు శాంతిపురం మండల తెలుగు తమ్ముళ్లు మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయకుమార్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. మండలం నుండి రెస్కో పాలకమండలి సభ్యులుగా ఎన్నికైన అనసూయ, బసవరాజు, శరవణకుమార్ (చలపతి)లను ఘనంగా సన్మానించారు. అలాగే రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌ను ఘనంగా సన్మానించారు. నాయకులు విజయరామిరెడ్డి, పీవీ నాగరాజు, రాజేంద్ర, గోపాల్, మణి తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండల పరిధిలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం మండల పరిధిలోని గొల్లపల్లి, పెద్దకాలువ, చెర్లోపల్లి ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. అలాగే డిపిఆర్సి రిసోర్స్ పర్సన్ గజేంద్ర ఆధ్వర్యంలో ముక్కళతూరు, బంగారెడ్డిపల్లి, గంగాధర నెల్లూరులో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఇందులో ముక్కలత్తూరు నందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పెంచిన మొక్కలపై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లోకేష్, డిప్యూటీ ఎంపీడీవో శివయ్య, పంచాయతీ కార్యదర్శులు కిరణ్ కుమార్, కుమార్, సింధు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు అండగా ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని ప్రభుత్వ బడులలో పేద విద్యార్థుల భవిత కోసం అంకితభావం, నిస్వార్థంగా పనిచేసే కొంత మంది ఉపాధ్యాయుల గురించి తెలుసుకుందాం..

ప్రభుత్వ బడులలోని విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ఆహ్లాదకరమైన వాతారవణంలో విద్యార్థుల కుటుంబ పరిస్థితులను తెలుసుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తోడ్పాడును ఇచ్చే వారిలో మొదటి వరుసలో ఉంటారు **గణిత ఉపాధ్యాయులు కనకాచారి.** ఈయన తనదైన శైలిలో పాఠ్యాంశాలను బోధిస్తూ ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించేలా కృషి చేశారు కనకాచారి మాస్టారు. గతంలో ఆయన దగ్గర చదువుకున్న శిష్యులందరికీ ఆయనంటే ఎంతో అభిమానం. విద్యార్థినుల పట్ల ఆయన ఓ తండ్రిలా వ్యవహరిస్తూ బాలికల విద్యకు తోడ్పాటును అందిస్తున్న తీరు అద్భుతం.

అలాగే ఉపాధ్యాయులు జె. హిమబిందు, ఎస్.శశికళ, ఏ.రేఖారాణి, ఫాతిమా ఉన్నిసా, విశ్వనాథ్, లతా రమణి. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో చాలా మంది పేద విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుతూ నిస్వార్థంగా తమ సేవలను అందిస్తున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో స్నేహపూర్వకంగా ఉంటూ విద్యార్థుల చదువు, ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తున్నారు. అంతే కాంకుడా తమ సొంత ఖర్చుతో బడులకు కావల్సిన విద్యాసామగ్రిని సైతం సమకూర్చుతున్నారు. ఉపాధ్యాయుల సేవలకు గ్రామస్తులు భేష్ అని అభినందిస్తున్నారు.

టీచర్ హిమబిందు, వరిగపల్లె: వరిగపల్లె హైవే దగ్గర స్కూట్ ఉండటంతో ప్రతి క్షణం విద్యార్థుల భద్రతను ఆమె గమనిస్తూనే ఉంటారు. పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారు చేయుట కోసం చిన్న వయస్స నుంచే క్రమశిక్షణతో కూడి విద్యను అందిస్తున్నారు. విద్యార్థుల భద్రత కోసం పాఠశాల చూట్టూ ప్రహరీగోడ నిర్మాణం కోసం పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, దాతలతో మాట్లాడుతూ ప్రయత్నిస్తున్నారు ఆమె. అంతేకాకుండా తన కుమారైల సహకారంతో అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు.

టీచర్ శశికళ, ముద్దురామపురం: ముద్దురామపురం నుంచి ప్రస్తుతం పెరియంబాడిలో పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల పిల్లలకు చేయూతను అందిస్తున్నారు టీచర్ శశికళ. విద్యార్థులను ప్రభుత్వ బడులకు పంపుతూ సర్కారు స్కూల్స్‌ను ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను సైతం సత్కరించారు ఆమె.

టీచర్ రేఖారాణి, కోడిగుట్ట: కోడిగుట్ట పాఠశాలలోని పిల్లలకు క్రమశిక్షణ, పరిశుభ్రత నేర్పిస్తూ వారితో పాటు కింద కుర్చోని భోధన చేస్తూ స్నేహపూర్వకంగా ఉంటారు రేఖారాణి మేడం. ఐదు మంది విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలో ప్రస్తుతం 15 మంది విద్యార్థులను చేర్పించారు. ప్రైవేట్ స్కూల్స్‌కు వెళుత్నన్న 9 మంది పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడికి రప్పించుకున్నారు. విద్యార్థుల తన పిల్లలుగా భావిస్తూ పేద విద్యార్థులను అక్కున చేర్చుకుంటున్న ఆమెకు యాదమరి ఎంఈవో మండల స్థాయి ఉత్తమ టీచర్ అవార్డును అందించారు. బడికి కావాలసిన విద్యాసామగ్రి అందిస్తూ గ్రామస్తుల మన్నలను పొందుతున్నారు.

టీచర్ ఫాతిమా ఉన్నిషా తురకవాడ: తురకవాడలోని మైనారిటీ పాఠశాలలో విద్యార్థులను క్రమశిక్షణ, మంచిదారిలో తీసుకొస్తాన్నారు ఆమె. గతంలో ఆమె రసూల్ నగర్ ఉర్దు పాఠశాలలోని చేసేవారు. ఆ పాఠశాలలో 20 విద్యార్థులుండా ప్రస్తుతం 70 విద్యార్థులతోపాటు ఇద్దరు ఉపాధ్యాయులతో ఆ పాఠశాల నడుస్తోంది. అలాగే తురకవాడలో 18 మందిగా విద్యార్థులు మాత్రమే ఉండగా ప్రస్తుతం 47 మంది ఉన్నారు.

ఫాతిమా మేడంను చాలా మంది విద్యార్థులు తల్లిగా భావిస్తూ ఆమెతో స్నేహపూర్వకంగా మెలుగుతారు.

టీచర్ విశ్వనాథ్ యాదమరి: విశ్వనాథ్ మండల వాసి, చిన్నతనం నుంచి చురుకైన వారు. పదవ తరగతి పరీక్షలో మండలం మొదటి స్థానంలో నిలిచారు. చదువులో అత్యుత్తమ ప్రతిభాపాటవాలు చూపుతూ ఉత్తమ ఉపాధ్యాయులగా అవార్డుతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్నలను పొందుతున్నారు. మండల విద్యాశాఖ అధికారి హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌కి ఈయన ప్రియ శిష్యుడు. ప్రస్తుతం పాతపాళ్యం బడిలో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నారు.

టీచర్ లత రమణి, భూమిరెడ్డిపల్లి: భూమిరెడ్డిపల్లె పాఠశాలలోని విద్యార్థులకు ఆమె అందుబాటులో ఉంటూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ చదువులో వారు ముందుండేలా కృషి చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం పదవ తరగతిలో కె.గొల్లపల్లె ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మండలంలో మొదటి, రెండో ర్యాంక్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రస్తుతం యాదమరి మోడల్ ప్రాథమిక పాఠశాలకు బదలీపై వెళ్ళారు. అక్కడ గతంలో 35 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం 130 మంది విద్యార్థులతో ప్రభుత్వ బడి కళకలాడుతోంది.

ఉపాధ్యాయ వృత్తి ఆదర్శనీయం

ప్రజాశక్తి- తవణంపల్లి: మండల పరిధిలోని పొన్నెడుపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో గురువారం ముందస్తు ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో హేమలత, చిత్తూరు ఎంఈవో 2 మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో హేమలత మాట్లాడుతూ సమాజమార్గ నిర్దేశకులు గురువులని, ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎంఈవోలను సత్కరించారు. పాఠశాల కమిటీ చైర్మన్లు గోపాలకృష్ణ, ఆయిషా, వైస్‌చైర్మన్ షమీన్, పాఠశాల డోనర్స్ యాగమూర్తి, సయ్యద్ మస్తాన్, మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు గీత, లక్ష్మి, అఖిల భాను, సిఆర్ఎంటి చిట్టిబాబు పాల్గొన్నారు.

కుప్పం పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం పట్టణంలోని కుప్పం పబ్లిక్ స్కూల్‌లో గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, బ్రహ్మంజలి కూచిపూడి నృత్యం, విద్యార్థులు కేరళలో జరుపుకునే 'ఓనం' సందర్భంగా చేసే తిరువందకళి అనే నృత్యం అందరికీ కట్టుకుంటున్నాయి. పాఠశాల ఛైర్‌పర్సన్ ఎన్.శాంత నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆధునిక సమాజ నిర్మాతలని, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే శిల్పులని కొనియాడారు. ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆట పోటీలను నిర్వహించారు. కార్యక్రమాన్ని జాతీయ గీతాలాపనతో ముగించారు. ప్రధానోపాధ్యాయుని వి.దమయంతి, ఉప ప్రధానోపాధ్యాయుని బి.ప్రియ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే భవితకు పునాదులు

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- వి కోట : భావిభారత పౌరుల నిర్మాణంలో ఉపాధ్యాయులదే ప్రధాన భూమిక అనీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన వీకోటలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మండల పరిధిలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉత్తమ సేవలందించిన గురువులను ఈ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తల్లీ తండ్రి తర్వాత విద్యార్థులకు గురువులే మార్గ నిర్దేశకులని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దితే వారు పెరిగిన తర్వాత సమాజాభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. సమాజంలో అత్యున్నత గౌరవప్రదమైన స్థానం గురువులదే అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెగా డీఎస్సీ ద్వారా మండలానికి నూతన ఉపాధ్యాయులు రానున్నారని దీనితో ఉపాధ్యాయుల కొరత తీరుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయుల సూచనలను మిగిలిన ఉపాధ్యాయులు పాటిస్తూ మండలానికి మంచి పేరు తీసుకురావడానికి పాటుపడాలని రాష్ట్ర వేర్‌హౌస్ డైరెక్టర్ రంగనాథ్ తెలిపారు. వీకోట పిఎసిఎస్ చైర్మన్ నారాయణస్వామి, సీనియర్ నేతలు రాంబాబు, సతీష్ తోపాటు ఎంపీడీవో ఈశ్వరన్న, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరసిద్ధునికి పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడు కుటుంబ సమేతంగా సమర్పించారు. కాణిపాకం దేవస్థానం అతిథిగృహం నుండి మేళ తాళాల నడుమ ఆలయానికి విచ్చేసి సుభద్ర మండపం దగ్గర పరివాటం కట్టుకొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. వీరికి దేవస్థానం ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయండతోపాటు స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ లోకనాథం, కాణిపాకం దేవస్థానం ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్, సూపరింటెండెంట్లు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, మాజీ ఛైర్మన్ మణి నాయుడు పాల్గొన్నారు.

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న టిటిడి ఛైర్మన్

ప్రభుత్వ విధానాలు సమర్థవంతంగా అమలు చేయాలి

తడి, పొడి చెత్తసేకరణను
మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

వివిధ మున్సిపాలిటీలలో శానిటేషన్ పనితీరుపై క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో శానిటేషన్ పనితీరుపై, విద్యుత్ దీపాల, రెవెన్యూ వసూళ్లు, తాగునీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుప్పం, నగరి, పుంగనూరు, పలమనేరు, చిత్తూరు మున్సిపాలిటీలో ఉన్నాయని, మున్సిపాలిటీలలో శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో శానిటేషన్ కొరకు, విద్యుత్ దీపాలంకరణ కొరకు పలమనేరు, పుంగనూరు మున్సిపాలిటీలకు టూరిజం శాఖ వారి ఆధ్వర్యంలోపై రెండు మున్సిపాలిటీలో మౌలిక వసతులు కొరకు కొంత నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, వివిధ మున్సిపాలిటీలలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం ఎలా నిర్వహించుచున్నారో, వీధి లైట్లు ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి, ఎన్ని మరమ్మత్తులు చేయాలి, ఎన్ని లైట్లు కొనుగోలు చేశారు, ఎన్ని విద్యుత్ దీపాల అమర్చారు, వార్డు ప్రకారం నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త తరలించడానికి అవసరమైన చోట్ల తోపుడుబండ్లను, ట్రాక్టర్లను, ట్రాలీని అవసరమైన చోట్ల కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆయా చెత్త సేకరణ డంపింగ్ యార్డ్ తరలిస్తున్నారు లేదా పరిశీలించాలని ఆదేశించారు. వివిధ మున్సిపాలిటీలలో ఎస్సీ ఎస్టీ కాలనీలో మున్సిపల్ కమిషనర్ సందర్శించాలని వారికి సురక్షతమైన తాగునీరు అందజేయాలని, అలాగే మున్సిపాలిటీ పాఠశాలల మరుగుదొడ్లు ఎలా ఉన్నాయో పరిశీలించాలని ఆదేశించారు. చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని సంజీవ్ గాంధీనగర్‌లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ పరిశీలించాలి. పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ గాంధీకాలనీలో చేపడుతున్న క్యాక్రమాలపై నివేదికల అందజేయాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ కమిషనర్లు చిత్తూరు నరసింహ ప్రసాద్, పుంగనూరు మధుసూదన్ రెడ్డి, పలమనేరు ఎన్వి రమణరెడ్డి, నగిరి కష్ణారెడ్డి, కుప్పం శ్రీనివాస రావు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్లతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

బంగారు ఆభరణాలపై రుణాలు

ప్రజాశక్తి- కుప్పం : కుప్పం సింగిల్ విండో బ్యాంకుల్లో బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడం జరుగుతుందని సింగిల్ విండో ఛైర్మన్ కృష్ణమూర్తి, కార్యనిర్వాహక అధికారి రాజేంద్ర తెలిపారు. రైతుల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకి అధిక మొత్తంలో రుణాలు ఇవ్వడం జరుగుతుందని కుప్పం మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఒక గ్రామ బంగారానికి రూ.6700లు రుణం ఇవ్వడం జరుగుతుందని, పది నిమిషాల్లోనే బంగారు ఆభరణాలపై రుణాలను మంజూరు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.



దేశంలో తొలిసారిగా మినీ ఫాల్కన్

పోలీసుల వినూత్న ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: దేశంలోనే తొలిసారిగా ప్రజారక్షణ కోసం రూపుదిద్దుకున్న మినీ ఫాల్కన్ వాహనాన్ని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆవిష్కరించారు. చిన్న ఊర్లు, పల్లెలు, వీధుల వరకు చేరుకునే మినీ ఫాల్కన్ లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో కొత్త అధ్యాయం. సాధారణంగా బ్రహ్మోత్సవాలు, బందోబస్తులు, లా అండ్ ఆర్డర్ సమస్యల సమయంలో బస్సు సైజులో ఉన్న ఫాల్కన్ వాహనాన్ని వినియోగిస్తున్నప్పటికీ, చిన్న ఊర్లు, వీధులు, పల్లెలకు తీసుకెళ్లడం కష్టంగా మారుతుంది. ఈసమస్యను అధిగమించేందుకు వినూత్న పరిష్కారంగా 'మినీ ఫాల్కన్' వాహనాన్ని ఎస్పీ రూపొందించారు. గురువారం జిల్లా సాయుధ దళం కార్యాలయంలో జిల్లా అధికారులు వాహనం రూపుదాల్చడానికి సహాయపడిన దాత ఎంఎంఎ సిటిఎస్ సంస్థ ఛైర్మన్ జి.దశరథ రెడ్డి సమక్షంలో ఎస్పీ జెండా ఊపి ప్రారంభించడం ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వ్యాప్తంగా చిన్న చిన్న ఊర్లలో, పల్లెలలో ర్యాలీలు, ధర్నాలు, పండుగలు ముఖ్యంగా జాతరలు అత్యంత ఘనంగా జరుగుతుంటాయని అలాంటి సందర్భాలలో ఉపయోగించేందుకు తాము ఒక వినూత్న పరిష్కారంగా ఈ మినీ ఫాల్కన్ వాహనాన్ని రూపొందించామని తెలిపారు.



ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో

నిందితుడికి 5 ఏళ్లు జైలు శిక్ష

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ఎర్ర సందనం స్మగ్లింగ్ కేసులు ముద్దాయికి 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.3లక్షలు జరిమానాను న్యాయమూర్తి విధించినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య గురువారం మీడియాకు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణ చేస్తూ పట్టుబడిన ముద్దాయి మహేంద్రకు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.3 లక్షల జరిమానా విధించిన తిరుపతి స్పెషల్ రెడ్ శాండల్ కోర్ట్ జడ్జి ఏ.నరసింహమూర్తి తీర్పు చెప్పినట్లు పేర్కొన్నారు. 2018 జూన్ 4వ తేదీ పచ్చికాపలం- తిరుపతి రోడ్డులో వాహనాల తనిఖీల సమయంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారని గమనించి రెండు బొలెరో వాహనాలను వదిలి పారిపోతుండగా వెదురుకుప్పం ఎస్ఐ సిబ్బంది నిందితుడు మహేంద్రను పట్టుకొని అదుపులోకి తీసుకొని రెండు వాహనాలను తనిఖీ చేశారు. అందులో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణ చేస్తున్నట్లు గుర్తించి రెండు వాహనాలు 135 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు ముద్దాయి మహేంద్రను విచారించగా ఈ అక్రమ రవాణా వెనుక మురళిశేఖర్, వెలన్, భాస్కర్, వెంకటేశులు, దేవకుమార్ ఉన్నారని చెప్పాడు. విచారణ అనంతరం ముద్దాయి చూపిన ప్రదేశం ప్రకారం, తమిళనాడులోని బుదూర్ ప్రాంతంలో గోదాములో మురళిశేఖర్ , వెంకటేశులును అదుపులోకి తీసుకున్నారు. సదరు ముద్దాయికి గురువారం 5 సంవత్సరాల జైలు శిక్ష రూ.3 లక్షల జరిమానా విధించారు.

చెరువులోకి 1.50 లక్షల చేప పిల్లలు

ప్రజాశక్తి- పుంగనూరు: గంగపుత్రులకు వారి కులవృత్తిలో నైపుణ్యత పెంచేందుకు మరింత ప్రయత్నం చేస్తామని శ్రీవెంకటేశ్వర మత్స్య సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమూర్తి అన్నారు. స్థానిక బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ నాణ్యమైన చేపపిల్లలను చెరువుల్లో వదులుతున్నామని చెప్పారు. జిల్లా మత్స్యశాఖ సహాయ సహకారాలతో చెరువుల్లో చేప పిల్లలు వదిలే కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పలు చెరువుల్లో చేపపిల్లలు వదులుతున్నట్లు చెప్పారు. పుంగమ్మ చెరువులో సుమారు 1.50లక్ష చేపపిల్లలను వదలడం జరిగిందన్నారు. కట్ల, రోహు, బంగారు తీగ, గడ్డి చేప నాణ్యమైన చేపపిల్లలు తెప్పించి చెరువుల్లోకి వదులుతున్నామన్నారు. హంద్రీనీవా నీళ్లతో పుంగనూరు నియోజకవర్గంలో ఉన్న మరిన్ని చెరువులు నీళ్ల వస్తాయి గంగపుత్రులకు భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు. ఆదరణ పథకం ద్వారా సంఘ సభ్యులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సమావేశంలో సంఘ నేతలు కామేశ్వర్, దొరస్వామి, మునస్వామి, శ్రీనివాసులు, ప్రకాష్, బాలసుబ్రమణ్యం, రఘుబాబు పాల్గొన్నారు.

'సెరికల్చర్'ద్వారా రైతులకు ఆదాయం

ప్రజాశక్తి- శాంతిపురం: కడపల్లి గ్రామ పంచాయతీ పోడూరు గ్రామంలో ఉపాధి హామీ, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఆరు లక్షల అంచనా వ్యయంతో పూర్తయిన సెరికల్చర్ షెడ్డును, పట్టు సాగును ఎంపీడీవో ఏ.బీఆర్.కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గోవిందయ్య పట్టు సాగు పథకం లాభదాయంగా ఉన్నదని తెలపడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో 75 సెరికల్చర్ షెడ్లు మంజూరైనట్లు వాటిలో 20 షెడ్లు పూర్తికాగా ఒక కోటి 20 లక్షలు లబ్ధిదారులకు చెల్లించినట్లు తెలిపారు. ఇంకా 50 షెడ్లు పూర్తి కావాల్సి ఉందని పూర్తి చేయాలని రైతులకు తెలిపారు. అలాగే పశువుల దాహార్తి తీర్చడానికి కోసం 50 నీటితొట్లెలు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ప్రజలువారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

కార్యకర్త మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని పెద్దపంజాణి పంచాయతీ బెరబల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ పంచాయతీ ప్రెసిడెంట్ రామస్వామి మృతికి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి గురువారం మృతునికి నివాళులర్పించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన రామస్వామి మృతదేహాన్ని స్థానిక టిడిపి నేతలతో కలిసి మృతుని స్వగ్రామంలో సంతాపం తెలియజేశారు.

దాహం తీర్చండి మహాప్రభో

మున్సిపల్ కార్యాలయం వద్ద రామ్‌నగర్ వాసుల రాస్తారోకో

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : మున్సిపల్ కొళాయిల్లో తాగునీరు వచ్చి పది రోజులకు పైగా అవుతోందని మా దాహం తీర్చండి మహాప్రభో అంటూ మున్సిపల్ పరిధిలోని రామ్‌నగర్‌కు చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్దకు విచ్చేసిన వారు మంచినీటి సరఫరా జరగడం లేదంటూ ఆందోళనకు దిగారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై కూర్చొని వాహనాల రాకపోకలను ఆపేశారు. తాగు నీటి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు రోడ్డుపై నుంచి లేవమంటూ ధర్నా చేస్తూ భీష్మించుకు కూర్చున్నారు. మున్సిపల్ నీటి సరఫరా సిబ్బంది వారించినా శాంతించలేదు. వారు మాట్లాడుతూ తమ ప్రాంతానికి తాగునీరు సరఫరా పది రోజులుగా లేదని తామూ ఎలా జీవించాలన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు.

అంగన్వాడీ మహాసభలను జయప్రదం చేయండి

యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ గౌరవాధ్యక్షులు గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): చిత్తూరు జిల్లాలో అంగన్వాడీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్టు, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గురువారం గుడిపాలలో జరిగిన అంగన్వాడీ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ని బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రతి బడ్జెట్లోనూ నిధులు కోత పెడుతూ ప్రైవేటీకరణ దిశగా పావులు కదుపుతున్నారని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రతి సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నప్పుడు పరిష్కారం చేస్తున్నారే తప్ప మనం చేస్తున్న పనికి గుర్తించి ప్రతిఫలంగా సమస్యలు పరిష్కారం చేయడం లేదని విమర్శించారు. అనేక పోరాటాల చరిత్ర గలిగిన అంగన్వాడి యూనియన్ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంత వరకు నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో యూనియన్ బలోపేతం చేయడానికి ప్రాజెక్ట్ నుంచి జిల్లా స్థాయి వరకు మహాసభలను జరిపి గతంలో జరిగిన కార్యక్రమాలను సమీక్ష చేసి భవిష్యత్తు పోరాటాలకు పదును పెట్టాలని మహాసభల్లో తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీలు ఎన్నుకొని నూతన ఉత్సాహంతో పనిచేయాలని తెలిపారు.సిఐటియు జిల్లా నాయకులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

మండల కమిటీలు ఎన్నిక

మండల కమిటీతోపాటు ఉన్న మూడు సెక్టార్ యూనియన్ నాయకులను ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా బుజ్జి, ఉపాధ్యక్షురాలుగా అముద, సెక్టార్ నాయకులు సుమలత, జమున, గిరిజ, కన్యాకుమారి, రాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

నేడు గురు పూజోత్సవం

70 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో గల జడ్పీ మీటింగ్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేది శుక్రవారం ఉదయం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 70మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా దీనావతి

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: మండలంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును మహిళా ఉపాధ్యాయురాలు అందుకోనున్నారు. మండలం పాతపాలెం ఎంపిపి పాఠశాలలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న దీనావతి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికై ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకోనున్నారు. గతంలో ఈమె మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్నారు. 2016, 2018 సంవత్సరాలలో జిల్లాస్థాయి ఉత్తమ సంకల్ప అవార్డును అందుకున్నారు. ఆమెను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అధికారులు అభినందించి కొనియాడారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- పలమనేరు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీపురం సీతారామయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 33 మంది ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులపై నవభారత నిర్మాతలని భావి పౌరులని తయారు చేసే బాధ్యత ఉందని, వారి వల్లే దేశం ముందుకు వెళ తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్ ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు.

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా మునస్వామి

ప్రజాశక్తి- రామకుప్పం: రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా రామకుప్పం మండలానికి చెందిన టి.మునస్వామి నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. మునస్వామి పార్టీ స్థాపితం నుంచి పార్టీ బలోపేతానికి, క్రియాశీలకంగా పనిచేస్తూ జడ్పిటిసిగా, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడిగా పేదలకు సేవలు అందించారు. పార్టీ గుర్తించి తనకు గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా నామినేటెడ్ పదవి ఇవ్వడం హర్షణీయమన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

నరసింహులు నాయుడు మృతి బాధాకరం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తయ్యూరు పాయకట్టు అంకనపల్లి మహాభారతం కార్యకర్త బసిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నరసింహులు నాయుడు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. తయ్యూరు పాయకట్టు 18 గ్రామాలకు చెందిన అంకనపల్లి మహాభారత యజ్ఞంలో నరసింహులు నాయుడి ది ప్రత్యేక పాత్ర. నరసింహులు నాయుడు మృతితో పాయకట్టులో విషాదం నెలకొంది. శుక్రవారం స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయి.







వన్యప్రాణులను రెచ్చగొట్టొద్దు...! : డిఎఫ్ఒ

పచ్చదనం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
కేరళ తరహా పరిహారం కోసం ప్రయత్నాలు
ఏనుగుల నుండి అప్రమత్తతకు ఆర్టిజిఎస్ టెక్నాలజీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లాలో ముఖ్యంగా తిరుమల పరిసర ప్రాంతాలు మరింత పచ్చదనం పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇందులో భాగంగా బడ్జెట్‌ను నిర్ణయించి దశల వారిగా విడుదల చేయనుందని తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో ఏనుగుల సంచారం నుండి మానవాళిని కాపాడడానికి ఆర్టిజిఎస్ టెక్నాలజీ ద్వారా సమూహ సమాచారాన్ని పంపుతూ మానవాళిని కాపాడే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా అటవీ సరిహద్దు గ్రామాల పరిధిలో ఏనుగులు సంచరిస్తే ఆ సమీప గ్రామస్తులకు ఏనుగుల సంచారం విషయాన్ని ఆర్టిజిఎస్ టెక్నాలజీ ద్వారా గ్రామంలోని అందరి మొబైల్ ఫోన్లకు సమూహ సమాచారం (పిడుగులు పడే ముందు వాతావరణ శాఖ అందించే విధంగా వైబ్రేషన్) అందుతుందన్నారు. దీంతో గ్రామస్తులు అప్రమత్తమై ప్రాణ నష్టం జరగకుండా కాపాడవచ్చన్నారు. ఇంతే కాకుండా ఏనుగులను నేరుగా చూడడానికి అత్యుత్సాహంతో కొంతమంది ఏనుగుల వద్దకు వెళ్లడంతో ఇటీవల ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించామన్నారు. తిరుమల కాలినడక మార్గంలో ఇటీవల చిరుతల సంచారం గణనీయంగా తగ్గిందని ఇందుకు కారణం నిరంతర పెట్రోలింగ్, అటవీ, టీటీడీకి సంబంధించిన సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కారణమన్నారు. అలిపిరి మెట్ల మార్గం లోని గాలిగోపురం నుండి ఎస్ఎస్ మందిరం వరకు 100 ఏఐ ఆధారిత ట్రాప్ కెమెరాలను అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో 30 కి పైగా సోలార్ పవర్ తో నడిచే లైవ్ స్ట్రీమింగ్ కెమెరాలు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా కంట్రోల్ స్టేషనులకు తక్షణ అలర్ట్ సమాచారాలు చేరవేయబడతాయన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో తిరుగుతున్న చిరుతపులులకు శాశ్వత పరిష్కారంగా ఎన్సిసి వారి సహకారాన్ని కోరామన్నారు. త్వరలోనే ఎస్వీయూ సమీప అటవీ ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు.

కేరళ తరహాలో బాధితులకు....

తిరుపతి జిల్లా పరిధిలో ఇటీవల ఏనుగుల దాడిలో చాలామంది మరణించారని, ఏనుగుల వలన పంటలు ధ్వంసమైన పరిస్థితులు నెలకొంది. అయితే ప్రభుత్వ విభాగాలుగా ఆయా విభాగాలకు సంబంధించిన పరిహారం బాధిత రైతులకు ఇప్పటివరకు చేరవేస్తున్నాం. అయితే రాష్ట్ర విపత్తుగా కేరళ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఏనుగుల దాడులను పరిగణించి బాధితులకు మరింతగా ఆర్థిక సహకారాన్ని అందిస్తోందన్నారు. కుప్పంలో ఏనుగుల దాడులు జరిగితే చిత్తూరు కలెక్టర్ కు బాధితులకు నేరుగా కలెక్టర్ సహాయం చేయడానికి ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అమలులో ఉన్నాయన్నారు. తిరుపతి జిల్లాలో కూడా ఏనుగుల దాడులు జరిగితే బాధిత కుటుంబాలకు జిల్లా కలెక్టర్ నేరుగా సహాయం చేసే పరిస్థితి రావాలని ఇప్పటికే లేఖలు రాశాం. దీంతోపాటుగా కేరళ తరహా పరిహారం ఇవ్వడానికి ఏనుగుల దాడులను రాష్ట్ర విపత్తుగా ప్రకటించడానికి కసరత్తు చేస్తున్నాం.

- వివేక్, జిల్లా అటవీశాఖ అధికారి, తిరుపతి జిల్లా

చెంబేడు కాల్వ మరమ్మతుకు శ్రీకారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణ ప్రధాన మురుగు నీటి కాలువల్లో ఒకటైన చెంబేడు కాలువ మరమ్మతు పనులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో మరమ్మతు పనులకు భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని మురుగు నీటిని బయటకు తరలిస్తున్న చెంబేడు కాలువను గత వైసిపి ప్రభుత్వం విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువలో సిల్టు పేరుకుపోవడంతో వర్షాకాలం కాలువ పరీవాహక మురికివాడలు ముంపుకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు దఫాలు పూడిక తీత పనులు చేపట్టామని వివరించారు. ప్రస్తుతం శాశ్వత మరమ్మతు పనులు చేపట్టి అభివద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.













విపక్షాల ఒత్తిడితో తగ్గిన 'జిఎస్‌టి'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విపక్షాల పోరాట ఫలితంగా ఎట్టకేలకు కేంద్రం దిగి వచ్చింది.. సామాన్య మధ్యతరగతికి సంబంధించి నిత్యవసర ధరలు కొంతమేర తగ్గేందుకు ఉపయోగపడనుంది. ముఖ్యంగా చదువుకు ఉపయోగించే వస్తువులపైనా, బీమాపైనా పూర్తిగా జీఎస్‌టిని రద్దు చేయడం ఉపశమనం కానుంది. దేశవ్యాప్తంగా ఒకే జీఎస్‌టిని తీసుకొచ్చినప్పటి నుంచి విపక్షాలు సామాన్యులు వాడే వస్తువులపైనా పెద్దమొత్తంలో జీఎస్‌టి విధించడంపై మండిపడుతూనే ఉన్నాయి. పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే వీరి డిమాండ్‌ను ఇన్నాళ్లూ పెడచెవిన పెట్టిన కేంద్రం, ట్రంపు సుంకాల విధింపు, బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఒక అడుగు వెనక్కి వేసి జీఎస్‌టిపై కొంతమేర ఉపశమనం కలిగే నిర్ణయాలు చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పుల ద్వారా 99 శాతం వస్తువులు 12శాతం శ్లాబ్ నుంచి ఐదు శాతానికి, 90 వాతం వస్తువులు 28 శాతం నుంచి 18 శాతానికి మారనున్నాయి.

భారీగా పన్ను పడేవి ఇవే...

పాన్‌మసాలా, సిగరెట్లు, లగ్జరీ కార్లు వంటి సిన్‌గూడ్స్, లగ్జరీ ఐటమ్స్, రెస్టారెంట్లు, లాటరీ సేవలపై పన్ను పోటు ఎక్కువ కానుంది. కొత్త స్లాబులు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయి.

జీఎస్టీ తగ్గనున్న వస్తువులివే..

జీవిత బీమా ఆరోగ్య బీమా ప్రీమియాలకు జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వడం వల్ల ప్రభుత్వ రాబడి సుమారు రూ.9,700 కోట్ల మేర తగ్గుతుందని అంచనా. జీఎస్టీలో 12శాతం ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్, దుస్తులు వంటి ఉత్పత్తులను 5శాతం శ్లాబ్‌లోకి మార్చడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా, వినియోగం పెరగడం ద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవచ్చని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం జీఎస్టీ ఆదాయంలో 67శాతం ఆదాయం 18శాతం శ్లాబ్‌లోని వస్తువుల నుంచి, 11శాతం ఆదాయం 5శాతం ఉన్న వస్తువుల నుంచి వస్తోంది.

జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలివే..

లగ్జరీ వస్తువులపై	40శాతం
సిమెంట్	18శాతం
మార్బుల్, గ్రానైట్	5శాతం
33 ఔషధాలపై	0
కూల్‌డ్రింక్స్, జ్యూస్	40శాతం
పాన్, సిగరెట్, గుట్కా	40శాతం
బొగ్గు	18శాతం
చేనేత	5శాతం
కంప్యూటర్లు, లాప్‌టాప్	5శాతం
ఎలక్ట్రిక్ వాహనాలు	5శాతం
ఆహార పదార్థాలు	0
త్రీవీలర్లపై	18శాతం
నాన్ ఆల్కాహాలిక్ బేవరేజస్	40శాతం
మనీగేమింగ్‌పై	40శాతం
నిత్యవసర సరుకులు	5శాతం
టీవీలు	18శాతం
హెల్త్ ఇన్సూరెన్స్	0
స్టేషనరీ వస్తువులు	0
వ్యవసాయ పరికరాలు	5శాతం
ఎరువులు	5శాతం

తిరుమలపై జిఎస్టి ఎత్తివేయాలి : సిఐటియు

తిరుమల కొండపై జీఎస్టీ పన్నులను ఎత్తివేయాలని టీటీడీ ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 22వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో ఈ చర్యను ప్రకటించాలని కందారపు మురళి కోరారు. జీఎస్టీ సంస్కరణలలో విద్యారంగానికి జీరో శాతం ప్రకటించారని, అదే మాదిరి తిరుమల ఆలయానికి జీరో శాతం జీఎస్టీని ప్రకటించడం ద్వారా భక్తులకు, యాత్రికులకు ఎంతగానో తోడ్పడుతుందని, ఆయా సంస్థల పరిధిలో మరిన్ని అభివద్ధి పనులు చేపట్టడానికి వీలవుతుందని కందారపు మురళి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలి ఈ దిశగా ఆలోచించి అత్యవసర పాలక మండలి సమావేశం జరిపి కేంద్ర ప్రభుత్వానికి వినతిని సమర్పించాలని కోరారు. గత ఐదేళ్లలో టీటీడీ జీఎస్టీ కింద 150 కోట్ల రూపాయలకు పైగా చెల్లించిందని, కేవలం 2024 సంవత్సరంలోనే రూ.50 కోట్ల వరకు ఈ పన్ను చెల్లింపు ఉందని స్వయంగా లోక్ సభలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తరపున మంత్రి పంకజ్ చౌదరి ప్రకటించిన విషయాన్ని కందారపు మురళి గుర్తు చేశారు.

చేనేతకు ఉపశమనమే : ఐలా భాస్కర్, చేనేతరంగం

కేంద్రం చేనేత రంగానికి 18శాతం నుంచి ఐదు శాతానికి జీఎస్‌టి తగ్గించడం ఉపశమనమే. వెంకటగిరిలోనే ఏడాదికి రూ.50 కోట్ల రూపాయల జీఎస్టీని చెల్లించేవాళ్లం. ప్రస్తుతం 5శాతానికి తగ్గించడం వల్ల దాదాపు ఏడాదికి 13 కోట్లు మాత్రమే భారం పడనుంది. ఇది చేనేత కార్మికులకు హర్షనీయం. చీరల మెటీరియల్ కొనుగోళ్లలోనూ జీఎస్‌టి తగ్గిస్తే మరింత ఉపయోగకరం. ఉచిత విద్యుత్ అన్నారు గాని ఇంతవరకూ అమలు కాలేదు. గత నెల ఆగస్టు బిల్లును సెప్టెంబర్ 4న తీసుకున్నాను. 900 రూపాయలు వచ్చింది. అంటే ఇంకా అమల్లోకి రానట్లే.

పారదర్శకంగా 'నక్ష' నిర్వహించాలి: కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నక్ష (రీసర్వే) కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. కచ్చపి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం నక్ష ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని వార్డు ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీలు, వి.ఆర్.ఓ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ సర్వే కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టులు గా ఎంపిక చేసిందని అన్నారు. అందులో తిరుపతి నగరం ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న స్థలాలు ఉండడం వలన జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. నగరంలోని అన్ని ప్రాపర్టీస్ క్షుణ్ణంగా సర్వే చేసేలా 50 బందాలను ఏర్పాటు చేశామన్నారు. వీరందరూ మీకిచ్చిన టార్గెట్ ను పూర్తి రికార్డు చేయాలని అన్నారు. ఈ సర్వే 60 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు. సర్వేకు వెళ్ళినప్పుడు స్థానిక నాయకులను కలుపుకుని వెళ్లాలని అన్నారు. ఈ ఓరియెంటేషన్ (శిక్షణ) కార్యక్రమాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందుగా ప్రభుత్వ భూములను గుర్తించాలని అన్నారు. ఎవరు ఎటువంటి పొరపాట్లకు పాల్పడినా ఆన్లైన్ భూరికార్డుల తయారీలో ఇబ్బందులు వస్తాయని, జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. సర్వే పూర్తి అయిన తరువాత నగరంలోని ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులు అన్ని డిజిటల్ రికార్డింగ్ అవుతాయని, భవిష్యత్తులో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఉండవని అన్నారు. నక్ష సర్వే కి వచ్చిన బందానికి నగరంలోని అన్ని భవనాల యజమానులు, స్థల యజమానులు భూ రికార్డు పత్రాలను చూపించి ఆన్లైన్ రికార్డుల్లో మీ స్థలాలను భద్ర పరచుకోవాలని అన్నారు.

ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ మెంబర్ చంద్ర, కార్పొరేటర్లు కుమారి, అనిత, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ ఖాన్, తహసీల్దార్ సురేష్ బాబు పాల్గొన్నారు.



టీటీడీకి రూ.1.01 కోట్లు విరాళం

ప్రజాశక్తి -తిరుమల తూర్పు గోదావరి జిల్లా వెలివెన్నుకు చెందిన శశి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ మేనేజింగ్ పార్టనర్ రవికుమార్ బురుగుపల్లి అనే భక్తుడు, సంస్థ తరపున, గురువారం శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.01 కోట్లు (రూ. 1,01,11,111) విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బి.ఆర్. నాయుడుకు అందజేశారు.

అపోహలను నమ్మొద్దు డిఎస్‌పి పార్థసారథి

ప్రజాశక్తి - కుప్పం

హంద్రీనీవా కాల్వల్లో నీరు పారడం లేదని, కాల్వలు ఎండిపోయాయని ఓ సోషల్ మీడియా ఛానల్‌లో ప్రసారం చేయడంపై కుప్పం డిఎస్‌పి పార్థసారథి మండిపడ్డారు. ఈ మేరకు 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ గత నెల 30న సిఎం చంద్రబాబునాయుడు వచ్చినపుడు ఏ విధంగా అయితే కాల్వల్లో నీరు ప్రవహిస్తుందో, ఇపుడూ అలాగే ఉందని, సోషల్ మీడియాలో వస్తున్న అబద్దపు సమాచారాన్ని ప్రజలు నమ్మరాదని హితవు పలికారు. సోషల్ మీడియాలో వచ్చిన పుకార్లపై తాము పరమసముద్రం వద్దకు వెళ్లి పరిశీలించామన్నారు. పరమసముద్రం నిండి వేరే చెరువుకు సైతం నీరు పారుతోందన్నారు. ఇప్పటివరకూ అబద్దపు ప్రచారం చేసిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.